# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజాల దాసు

తెలంగాణ ఆదివారం, 21 - సెప్టెంబర్ - 2025 సంపుటి : 16 సంచిక : 54 పేజీలు 08 వెల : 6/-







## టైమ్స్ ఆఫ్ వార్తకు

# స్పందించిన ప్రభుత్వం

- మైనార్టీ డిక్లరేషన్ హుళుక్కేనా శీర్షికన టైమ్స్ ఆఫ్ వార్తలో ప్రచురితమైన వార్తపై స్పందించిన ప్రభుత్వం
- మైనార్టీల సంక్షేమానికి పథకాలు ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- రాష్ట్ర ముస్లిం మైనారిటీలకు సీఎం ప్రకటించిన పలు పథకాలు

కాంగ్రెస్ రాష్ట్ర మైనారిటీ ప్రధాన కార్యదర్శి రఫీ యుద్దీన్ ఘోరీ

టైమ్స్ ఆఫ్ వార్త - ప్రత్యేక ప్రతినిధి ఖాజా భాయి

రాష్ట్రంలో 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా, కాంగ్రెస్‌ని గెలిపిం చుకునేందుకు రాహుల్ గాంధీ 9 నవంబర్ 2023న నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో మైనార్టీ డిక్లరేషన్‌ను అట్టహాసంగా ప్రకటించారు. అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం 18 నెలల ప్రజా పాలన గడిచిపోయిన సచార్ కమిటీ సిఫారసులు, సుధీర్ కమిటీ సూచనలను అమలు చేయకపోవడంతో ఈనెల 14న టైమ్స్ ఆఫ్ వార్త మైనార్టీ డిక్లరేషన్ హుళుక్కేనా? అన్న శీర్షిక కథనాన్ని ప్రచురించిన విషయం పాఠకులకు తెలిసిందే... ఎట్టకేలకు కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర మైనారిటీల సంక్షేమం కోసం శుక్రవారం (సెప్టెంబర్ 19) రెండు కొత్త పథకాలను ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఈ పథకాలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ మాట్లాడుతూ ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన", "రేవంతన్నా సహాకారం - మిస్కీన్ల కోసం" పేరుతో ఆన్లైన్ రిజిస్ట్రేషన్ల ప్రక్రియకు సంబంధించిన పోర్టల్‌ను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ రెండు పథకాలను ముస్లిం మైనార్టీలు సద్వినియోగం చేసుకోవాలని ఆయను పిలుపునిచ్చారు.. తెలంగాణ ప్రజా ప్రభుత్వం మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా "ఇందిరమ్మ మైనార్టీ మహిళ యోజన వితంతువు, విడాకులు పొందిన వారు, అనాథ ముస్లింలు, అవివాహిత మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం ఒక్కొక్కరికి

మిగతా 8లో..

## 42శాతం రిజర్వేషన్లతోనే

# స్థానిక సమరం



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ప్రభుత్వ పరంగా బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని ప్రభుత్వం నిర్ణయించింది. సెప్టెంబర్ నెలాఖరులోపు స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించాల ని హైకోర్టు అదేశించిన నేపథ్యంలో ప్రభుత్వం నిర్ణయం ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే స్థానిక ఎన్నికలు కోర్టు విధించిన గడువులోగా నిర్వహించడం సాధ్యం కాదని, ఇదే విషయాన్ని హైకోర్టుకు నివేదించాలని సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన శనివారం సాయంత్రం క మాండ్ కంట్రోల్ సెంటర్‌లో జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో నిర్ణయించినట్టు తెలిసింది. బీసీ రిజర్వేషన్లు పెంచుతూ శాసన సభ ఆ మోదించిన బిల్లు, అలాగే రిజర్వేషన్లను 50 శాతానికి పరిమితం చేస్తూ గత బీఆర్ఎస్ ప్రభు త్వం చేసిన చట్టాన్ని సవరణ చేస్తూ మరో బిల్లు గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉండటం, అలాగే బీసీలకు విద్యా, ఉద్యోగాలలో 42 శాతం రిజరేష్వన్లు కల్పిస్తూ శాసనసభ ఆమోదించిన మరో బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉన్న కారణంగా వీటితో ముడిపడి ఉన్న స్థానిక ఎన్నికలను ఇప్పట్లో నిర్వహించడం సాంకేతికంగా సాధ్యం కాదని హైకోర్టుకు తెలియజేయాలని సీఎం అధ్యక్షతన జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో న్యాయ నిపుణులు సూచించినట్టు అధికార వర్గాల సమాచారం. ఈ మేరకు ఇదే విషయాన్ని హైకోర్టుకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున తెలియజేయాలని, సంబంధిత అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించినట్టు ఈ వర్గాల సమాచారం. గవర్నర్ తనకు పంపిన బిల్లుపై మూడు నెలలలో నిర్ణయం తీసుకోవడం కానీ, తిప్పిపంపడం కానీ చేయాలని ఈ అంశంపై గతంలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు పై కోర్టులో సవాల్ చేయాలని నిర్ణయించినట్టు తెలిసింది. హైకోర్టు, సుప్రీంకోర్టుకు వెళ్లే అంశం పై కూడా సమావేశంలో చర్చించి నట్టు తెలిసింది. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, సీతక్క, పాటు న్యాయ నిపుణులు పాల్గొన్నారు.



## అధికారం అందుకోవడానికి

# రోడ్‌మ్యాప్ సిద్ధం

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్ర రాజకీయాల్లో శూ న్యత నెలకొన్నదని, దానిని భర్తీ చే సుకుంటూ అధికారంలోకి రావడానికి రోడ్ మ్యాప్ సిద్ధం చేసుకున్నావని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు తెలిపారు. ఇప్పుడు ఆ రోడ్ మ్యాప్ తాను బహిర్గతం చేయలేనని అన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాల పని తీరు చూసి విసిగి పో యిన ప్రజలు ప్రత్యామ్నాయంగా బిజెపి వైపు చూస్తున్నారని రాంచందర్ రావు శనివారం పార్టీ అధికార ప్రతినిధి ఎన్‌వి సుభాష్‌తో కలిసి మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ చెప్పారు. సిఎం రేవంత్‌రెడ్డికి కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి, బిజెపి ఫోబియా పట్టుకున్నదని రాంచందర్ రావు విమర్శించారు. పొద్దున లేచినప్పటి నుంచి బిజెపి లేదా కిషన్ రెడ్డిని టార్గెట్ చేసి మాట్లాడుతున్నారంటే ఎంత ఫోబియా పట్టుకున్నదో అర్థమవుతున్నదని అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో తమ పార్టీ అభ్యర్థి ఘన విజయం సాధిస్తారని ఆయన ధీమాగా చెప్పారు. అభ్యర్థిని ఖరారు చేసేందుకు పార్టీ తరఫున కమిటీని ఏర్పాటు చేస్తామన్నారు. పోటీ చేసేందుకు చాలా మంది ఉత్సాహ పడుతున్నారని, ఎన్నికల ముం దు అనేక హామీలు ఇచ్చి, ఇప్పుడు కేంద్రం సహకరించడం లేదంటూ విమర్శిస్తూ, బద్నాం చేసే ప్రయత్నం చేస్తున్నదని అన్నారు.

## రాష్ట్రంలో 9 గుర్తింపులేని

# రాజకీయ పార్టీలు రద్దు

సీఈఓ సుదర్శన్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలో నమోదైన తొమ్మిది గుర్తింపు లేని రాజకీయ పార్టీలను చట్టపరమైన నిబంధనలు పాటించకపోవడంతో ఎన్నికల సంఘం డి లిస్టింగ్ చేసినట్టు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుధర్శన్ రెడ్డి తెలిపారు. రద్దయిన పార్టీలలో ఆల్ ఇండియా ఆజాద్ కాంగ్రెస్ పార్టీ, ఆల్ ఇండియా బీసీ ఓబీసీ పార్టీ, బీసీ భారత దేశం పార్టీ, భారత్ లేబర్ ప్రజా పార్టీ, లోక్ సత్తా పార్టీ, మహాజన మండలి పార్టీ, నవభారత్ నేషనల్ పార్టీ, తెలంగాణ ప్రగతి సమితి, తెలంగాణ ఇండిపెండెంట్ పార్టీ ఉన్నాయి. ఈ పార్టీలన్నీ నమోదు అయినప్పటికీ గుర్తింపు పొందలేదనీ, ప్రజాస్వామ్య ప్రతినిధుల చట్టం-1951 ప్రకారం తప్పనిసరి నివేదికలు, లెక్కలు సమర్పించకపోవడంతో ఎన్నికల సంఘం వాటిని రద్దు చేసిందని వివరించారు. రద్దయిన పార్టీలు ప్రధానంగా హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి, భద్రాద్రి-కొత్తగూడెం జిల్లాలకు చెందినవే. వీటిలో నాలుగు పార్టీలు హైదరాబాద్‌కు, మరో నాలుగు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాకు, ఒకటి భద్రాద్రి-కొత్తగూడెంకు చెందినది. ఈ నిర్ణయాన్ని జీహెచ్ఎంసీ కమిషనర్, హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టర్లకు పంపించామనీ, వెంటనే అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించామని సుధర్శన్ రెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత కాపాడడమే లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.







# పత్తి సేకరణకు ఏర్పాట్లు చేయాలి

రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేతివృత్తులు, వస్త్రశాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

రాష్ట్రవ్యాప్తంగా 2025-26 పత్తి మార్కెటింగ్ సీజన్ ప్రారంభానికి ముందు, రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేతివృత్తుల, వస్త్రశాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ రోజు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పత్తి ఉత్పత్తి, మార్కెట్ ధరల పరిస్థితి, అమలు, రైతులకు చెల్లింపులు, జిన్నింగ్ ప్రాసెసింగ్ మిల్లుల ఏర్పాట్లు, రవాణా సమస్యలు, డిజిటలైజేషన్, రైతుల రిజిస్ట్రేషన్, స్థానిక కమిటీలు, ఫిర్యాదు పరిష్కారం వంటి అనేక అంశాలపై సమగ్రంగా చర్చ జరిగింది. ప్రతినిధులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో పత్తి సేకరణలో రాష్ట్ర ప్రభుత్వ సహకారం అవసరమని, దేశవ్యాప్తంగా ఈ సంవత్సరం కొన్ని నూతన విధానాలు ప్రవేశపెట్టామని అన్నారు. దానికి తగ్గట్టుగా ప్రభుత్వ సహాయం అందించాలని మంత్రిగారిని కోరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్ని సహాయ సహకారాలు ఉంటాయన్నారు. రాష్ట్రంలో పండే పత్తి ప్రత్యేక నాణ్యత కలిగినదని మంత్రి వివరించారు. ప్రస్తుతం మార్కెట్ ధరలు కంటే క్వింటాల్‌కు రూ.1099 తక్కువగా ఉన్నాయని, ఇది రైతులకు ఆందోళన కలిగిస్తున్నదని పేర్కొన్నారు. కాబట్టి రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు సీసీఐ సమర్థవంతంగా కొనుగోళ్లు చేపట్టాలని ఆదేశించారు. అక్టోబర్ నెల నుంచే పత్తి సేకరణకు ఏర్పాట్లు చేసుకోవాలని, రైతులు ఇబ్బందులు ఎదుర్కోకుండా రాష్ట్రవ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలను 110 నుండి 122కి పెంచినట్లు మంత్రి వెల్లడించారు. అదనంగా, రాజన్న సిరిసిల్ల జిల్లాలో కొత్తగా కొనరావుపేట కేంద్రాన్ని కూడా చేర్చాలని సూచించారు. రైతులు తమ పత్తిని సులభంగా విక్రయించుకునేందుకు జిన్నింగ్ ప్రాసెసింగ్ మిల్లులు, గోదాములు సమృద్ధిగా అందుబాటులో ఉండేలా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.

# కాంగ్రెస్‌లో చేరే ఉద్దేశం లేదు

- కాంగ్రెస్ నేతల్ని కలవలేదు.. కొత్తపార్టీ పెట్టడంపై నిర్ణయం తీసుకోలేదు
- కాంగ్రెస్ నుంచి బయటికి రేవంత్‌రెడ్డి?
- ఇష్టాగోష్టిలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న పరిణామాలను చూస్తుంటే సీఎం రేవంత్‌రెడ్డి ఆ పార్టీ నుంచి బయటకు పోతున్నాడేమో అన్న అనుమానం కలుగుతున్నదని తెలంగాణ జాగృతి అధ్యక్షులు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. రేవంత్‌రెడ్డి తన పేరును పదేపదే తీసుకోవడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. శనివారం హైదరాబాద్‌లో మీడియా ప్రతినిధులతో ఆమె చిట్ చాట్ నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నేతలతో అప్రోచ్ కాలేదనీ, ఆ పార్టీలో చేరే ఉద్దేశమే తనకు లేదని స్పష్టం చేశారు. కొత్త పార్టీ పెట్టాలా? వద్దా? అనే దానిపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని చెప్పారు. పార్టీ పెట్టేముందు కేసీఆర్ వందల మందితో చర్చలు జరిపారనీ, ప్రస్తుతం తాను అదే చేస్తున్నానని తెలిపారు. తండ్రి పార్టీ నుంచి సస్పెండ్ అయిన మొదటి కూతుర్ని తానేనని వాపోయారు. నీటిపారుదల శాఖలో జరుగుతున్న పరిణామాలపై కేటీఆర్‌ను 2016లో అలర్ట్ చేశానని గుర్తుచేశారు. కాళేశ్వరం విషయంలో ప్రతి నిర్ణయం కూడా కేసీఆర్ దేనని పీసీ ఘోష్ కమిషన్ ఎదుట హరీశ్‌రావు చెప్పారని గుర్తుచేశారు. కాళేశ్వరం విషయంలో తప్ప మిగతా అంశాల్లో హరీశ్‌రావుపై తనకు కోపంలేదన్నారు. తాను ఒక వర్గం కోసం కాకుండా ప్రజలందరి కోసం పనిచేయాలనుకుంటున్నానని చెప్పారు.



since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



## ఉపాధ్యాయ సమస్యలను ప్రభుత్వం ఖ పరిష్కరించాలి

### టీఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి గుగులోత్ రామకృష్ణ

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



ఉపాధ్యాయ సమస్యలను ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలని టిఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి గుగులోత్ రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నాడు బోనకల్ మండల కేంద్రంలో జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో జాప్యం తగదని ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సత్వరమే సమస్యలు పరిష్కరించాలన్నారు. టేటు పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు పునఃసమీక్షించాలని కోరుతూ ఎస్టిఎఫ్ఐ తరఫున రిపిటిషన్ వేయనున్నట్లు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు కేంద్ర ప్రభుత్వం కూడా సుప్రీంకోర్టులో రిపిటిషన్ వేయాలని కోరారు. బీసీ వెల్ఫేర్ సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల సమయసారణిని మార్చాలని రాష్ట్ర ప్రభుత్వానిడిమాండ్ చేశారు. కేజీబీవీ ఉపాధ్యాయులకు టైమ్ స్కెల్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. డిఏలను విడుదల చేయాలని, పెండింగ్ బిల్లులను సత్వరమే విడుదల చేయాలని, పి ఆర్ సి ని వెంటనే ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నెల నెల ప్రమోషన్ల ను ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షులు చిన రంగా రావు, మండల ఉపాధ్యక్షులు పి. గోపాలరావు, మండల కార్యదర్శి పి. నరసింహారావు, ఉయ్యాల రామారావు, బి.నిర్మల, సోషల్ మీడియా కన్వీనర్ నరేంద్ర సింహం తదితరులు పాల్గొన్నారు

## పాతర్లపాడు విద్యార్థినికి తొలి రౌండులోనే ప్రభుత్వ మెడికల్ సీటు

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



పాతర్లపాడు విద్యార్థినికి ప్రభుత్వ మెడికల్ కళాశాలలో పాతర్లపాడు గ్రామానికి చెందిన గార్లపాటి మనీషాకు తొలి రౌండ్‌లోనే ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీటు లభించి ంది. ఆమెను గ్రామ ప్రజలతోపాటు ఆదర్శ పాఠశాల మేనేజ్మెంట్ కూడా అభినందించింది.

## చిన్నమండవ మున్నేరు ప్రాంతాన్ని పరిశీలించిన స్పెషల్ డిప్యూటీ కలెక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



చింతకాని మండలం చిన్నమండవ గ్రామంలో గత 5నెలల కాలం ఇందిరమ్మ లబ్ధిదారుల నుంచి ట్రాక్టర్ వేయి రూపాయల వసూలు చేస్తున్న విషయం తెలిసిందే, స్థానికులు జిల్లా కలెక్టర్ ఫిర్యాదు మేరకు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చిన్నమండవ మునేరు ప్రాంతాన్ని పరిశీలించారు... పట్టా పాస్ బుక్కులు కలిగిన వ్యక్తులు ప్రభుత్వం అనుమతి లేకుండా ఇసుక ర్యాంపు ఏర్పాటుచేసిరు... అట్టి రాంపులను జెసిబి తో తొలగించడం జరిగింది... ప్రభుత్వ అనుమతితో ఇందిరమ్మ లబ్ధిదారులకు ఉచిత ఇసుక వచ్చేలా కలెక్టర్ గారికి నివేదిక ఇస్తామని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తెలియజేశారు.... ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా చేసిన వారిపై నష్ట నివారణ చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతకాని ఎమ్మార్వో బాబ్జి ప్రసాద్, ముదిగొండఎలిశబెత్ రాణి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు ఏకవీర, జగదీష్, నాగులవంచ జిపిఓ లు షేక్ షేక్ ఉద్దండు సాహెబ్, షేక్ లాల్ జాన్ పాషా, గ్రామస్తులు పాల్గొన్నారు.

## చింతకాని మండలంలో ఎమ్మార్పీఎస్ ధర్నా

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



చిన్నమండవ పంచాయతీ కార్యాలయం ముందు శనివారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలు, చేయూత పింఛనుదారులు మహా ధర్నా నిర్వహించారు. గ్రామ అధ్యక్షుడు లిలిగుండ్ల ప్రవీణ్ మాదిగలిలి మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పెన్షన్లు పెంచుతామని మేనిఫెస్టోలో పేర్కొంది. ఆ హామీలను నమ్మి ప్రజలు ఓటు వేశారు. కానీ అధికారంలోకి వచ్చిన 20 నెలలు గడిచినా ఇప్పటి వరకు పెన్షన్లు పెంచలేదని మండిపడ్డారు. వికలాంగులకు నెలకు రూ.6,000, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, నేత గీత, బీడీ కార్మికులకు రూ.4,000, కండరాల బలహీనతతో బాధపడుతున్న వారికి రూ.15,000 పెన్షన్ మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కొత్తగా దరఖాస్తు చేసిన వారందరికీ వెంటనే పెన్షన్లు మంజూరు చేయాలని కోరారు. డిమాండ్లు నెరవేర్చకపోతే పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం అని హెచ్చరించారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి ధనలక్ష్మికు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గుండ్ల చంద్రమ్మ, గంగుల మల్లయ్య, గుండ్ల కరణమ్మ, అమర్లపూడి కళ్యాణి, బదరుపల్లి రమణ, అన్నేపోగు రుతుమ్మ, గుండ్ల వెంకటేశ్వర్లు, గుండ్ల వరయ్య, మద్దెల అంజయ్య, అమర్లపూడి రాజశేఖర్, గంగుల నాగరాజు, బందర్ నవీన్ పాల్గొన్నారు.

# నేడు ప్రపంచ శాంతి దినోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త-కామారెడ్డి/బిక్కనూర్

ప్రతీ సంవత్సరం సెప్టెంబర్ 21న ప్రపంచ శాంతి దినోత్సవాన్ని జరుపుకుంటారు. ప్రపంచంలో పరస్పర సహకారం, సోదరభావం పెంపొందించుకోవడమే ఈ దినోత్సవం ప్రధాన ఉద్దేశం. 1981లో ఐక్యరాజ్యసమితి సాధారణ సభ తీర్మానం ద్వారా ఈ దినోత్సవాన్ని అధికారికంగా గుర్తించింది. కవి, లెక్చరర్ ఉమాశేషారావు వైద్య మాట్లాడుతూ శాంతి లేకుండా మానవ జీవనం సుఖసంతోషాలతో ఉండదు. యుద్ధాలు, తీవ్రవాదం, హింస, అసమానతలు, ద్వేషం ఇవన్నీ మానవ అభివృద్ధికి ప్రధాన అడ్డంకులు. శాంతి ఉంటేనే విద్య, సాంకేతికత, ఆర్థిక స్థిరత్వం, సాంస్కృతిక విలువలు వికసిస్తాయి" అని పేర్కొన్నారు.

విద్య ద్వారా సహనాన్ని పెంపొందించడం, మత, జాతి, వర్గ వివక్షలను తగ్గించడం, పేదరిక నిర్మూలన, సమాన అవకాశాల కల్పన, హింసకు బదులుగా సంభాషణ, చర్చల ద్వారా సమస్యల పరిష్కారం, ప్రపంచ శాంతి దినోత్సవం సందర్భంగా ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయంలో ప్రతీ ఏడాది శాంతి గడియారం మోగించడం సంప్రదాయంగా కొనసాగుతోంది. "శాంతి అనేది కేవలం యుద్ధం




లేకపోవడమే కాదు అది న్యాయం, సమానత్వం, గౌరవం, మానవ హక్కులు కలిగిన స్థితి. ప్రతి వ్యక్తి తన కుటుంబం, సమాజం, దేశంలో శాంతి స్థాపనకు కృషి చేస్తేనే నిజమైన ప్రపంచ శాంతి సాధ్యమవుతుంది" అని ఉమాశేషారావు వైద్య అభిప్రాయపడ్డారు. నేటి ప్రపంచ పరిస్థితులపై ఆయన ఆందోళన వ్యక్తం చేస్తూ "మూడో ప్రపంచ యుద్ధం వాతావరణం నెలకొన్నట్టే కనిపిస్తోంది. ఇజ్రాయిల్-పాలస్తీనా ఘర్షణలు, భారత్-పాకిస్తాన్ ఉద్రిక్తతలు, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ప్రపంచ ఆర్థిక వ్యవస్థను కుదిపేస్తున్నాయి. ఆయిల్ ధరల పెరుగుదలతో అనేక దేశాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. కొన్ని తరాలు కోలుకోలేని స్థితి ఏర్పడే ప్రమాదం ఉంది. అగ్రరాజ్యాలు ఆయుధాల విక్రయాలతో లాభాలు పొందుతున్నాయి, కానీ మానవాళి నష్టపోతోంది అని పేర్కొన్నారు. "ప్రపంచ ప్రజలంతా శాంతిని కాపాడి అభివృద్ధి దిశగా సాగితేనే భూమి నిజమైన మానవ కుటుంబంగా నిలుస్తుంది" అని ఆయన పిలుపునిచ్చారు.

## సిద్దార్థ స్కూల్‌లో బతుకమ్మ సంబరాలు

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

బిక్కనూర్‌లోని సిద్దార్థ విద్యాలయంలో బతుకమ్మ పండుగ ఘనంగా జరిగింది. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్న వేడుకలో పాఠశాల ఆవరణ పూలతో నిండిపోవడంతో ఉత్సవ వాతావరణం నెలకొంది. బాలికలు, బాలురు ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో బతుకమ్మలను అలంకరించారు. చిన్నారులు తమకు నచ్చిన పూలతో బతుకమ్మలు తయారు చేసి చుట్టూ తిరుగుతూ పాటలు పాడి సందడి చేశారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా స్కూల్ కరెస్పాండెంట్ సుధాకర్ మాట్లాడుతూ 'బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబించే ప్రత్యేక పండుగ. ఇటువంటి వేడుకల ద్వారా పిల్లల్లో ఐక్యత, ఆనందం, సాంప్రదాయ విలువలు పెరుగుతాయి' అని అన్నారు. పండుగలో భాగంగా విద్యార్థులు జానపద నృత్యాలు, బతుకమ్మ పాటలు ప్రదర్శించగా, చివరగా అందరికి పండ్లు, స్వీట్లు పంచిపెట్టారు. ఉత్సాహభరిత వాతావరణంలో జరిగిన ఈ వేడుక విద్యార్థులు, ఉపాధ్యాయులకు మరపురాని అనుభూతిని కలిగించింది.



## ఫోటో ఎక్స్పోకి తరలిన బిక్కనూర్‌మండల ఫోటో గ్రాఫర్స్

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

హైదరాబాద్ లో నార్సింగి లో ఓం కన్వెన్షన్ హాల్ లో జరిగిన ఫోటో ఎక్స్పో కి బిక్కనూర్ మండల యూనియన్ తరపున ఫోటో గ్రాఫర్స్ తరలి వెళ్లడం జరిగింది. ఇట్టి ఎక్స్పో కి రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 4000 మంది సందర్శకులు వచ్చారు. బిక్కనూర్ నుండి తరలి వెళ్లిన మండల నాయకులలో అధ్యక్షులు శమీర్, ప్రత్యేకంగా స్టేట్ అధ్యక్షులు హుస్సేన్ తో మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా లో జరుగుతున్న కార్యక్రమాలు వివరించారు అలాగే రాష్ట్ర వ్యాప్తంగా అమలవుతున్న కుటుంబ భరోసా పథకంలో కామారెడ్డి జిల్లా ముందుంది అని అలాగే



చాలా బాగా అమలవుతుంది అని తెలియజేసారు. ఇట్టి కార్యక్రమం లో బిక్కనూర్ మండల% నుండి శ్రావణ్, శ్రీనివాస్, అసం సిద్దరాములు, మాచారెడ్డి మండలం నుండి సంతోష్ పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయాల ముట్టడి



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

మాదిగ రిజర్వేషన్ల పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) ఆదేశాల మేరకు వృద్ధులు, వితంతువులు, వికలాంగులు సహా అన్ని వర్గాల చేయూత పింఛనుదారుల పెన్షన్‌ను పెంచాలని డిమాండ్ చేస్తూ శనివారం చింతకాని మండల పరిధిలో ఆందోళనలు జరిగాయి. మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు 16 గ్రామాలలో గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద ముట్టడులు చేపట్టి, అనంతరం పంచాయతీ కార్యదర్శులకు మెమోరాండాలు సమర్పించారు. గ్రామ అధ్యక్షులు, గ్రామ కమిటీలు, మండల నాయకులు, జిల్లా నాయకుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. ప్రభుత్వం తక్షణమే పెన్షన్లను పెంచాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు.

## నాగులవంచ ప్రభుత్వ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

మండల పరిధిలోని నాగులవంచ ప్రభుత్వ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆటపాటలతో బతుకమ్మ లాడినారు .కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కనపర్తి వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


## ఎస్సై వీరేందర్‌ని కలిసిన కాంగ్రెస్ నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

చింతకాని మండల ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన వీరేందర్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు. తెలియజేసిన కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు నూతలపాటి వెంకటేశ్వర రావు, అనంతసాగర్ మాజీ సర్పంచ్ చల్లా అచ్చయ్య, జానపాటి ఆదినారాయణ, కాకర్ల పుల్లారావు.

## గుంతల రోడ్డు బాగు చేసిన గ్రామ ప్రజలు



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

బిక్కనూర్,పట్టణ కేంద్రంలో భారీ వర్షాల కారణంగా రోడ్డులో గుంతలు పడి ప్రమాదకరంగా మారింది. ఏ అధికారులు నివారణ చర్యలు చేపట్టలేదు. కొందరు ప్రజలు ఎవరో వస్తారు ఏదో చేస్తారు అని ఎదురు చూడలేదు భాద్యతగా ముందుకు వచ్చి రోడ్డు గుంతలు పూడ్చి ఆదర్శంగా నిలిచారు. గడ్డమీది సత్య నారాయణ, మ్యాదరి కిషన్, నరేష్, సురేష్ మ్యాదరి ప్రవీణ్, రాము కలిసి ఈ పని చేసి అందరికి ఆదర్శంగా నిలిచారు.



TIMES OF VARTHA (18-09-2025)_times of varha main (13-2).qxd 9/21/2025 6:00 AM Page 3



# “దసరా పండుగకు 388 ఆర్టీసీ ప్రత్యేక బస్సులు”

**ఈనెల 26 నుంచి అక్టోబర్ 1 వరకు అందుబాటులోకి**

**వివరాలు వెల్లడించిన నిజామాబాద్ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ టీ. జోష్న**



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

దసరా పండుగ సందర్భంగా ప్రయాణికుల సౌకర్యార్థం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రత్యేక బస్సు సౌకర్యాలను కల్పిస్తోందని రీజినల్ మేనేజర్ టీ. జోష్న తెలిపారు. నిజామాబాద్ రీజియన్ నుంచి సికింద్రాబాద్ (జేబీఎస్) తిరుగు ప్రయాణాలకు అదనపు బస్సులు నడపబడ నున్నా యన్నారు. సికింద్రాబాద్ ( జేబీఎస్ ), ఇతర ప్రాంతాలకు అధిక సంఖ్యలో ప్రయాణికులు వెళ్ళే అవకాశం ఉన్నందున ఎటువంటి రవాణా సమస్యలు తలెత్తకుండా నిజామాబాద్ రీజియన్ అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక బస్సులు నడిచే తేదీలు, బస్సు సర్వీసుల సంఖ్య ఓ పి ఆర్ ఎస్ – 36,నాన్ – ఓ పి ఆర్ ఎస్ – 332 ఉన్నాయని వెల్లడించారు. ఇందులో భాగంగా ఈనెల 26న – 50, 27న – 80,28న – 68, 29న – 50, 30న – 50, అక్టోబర్ 1న – 50, మొత్తం 388 ప్రత్యేక బస్సులు నడపబడతాయన్నారు. నిజామాబాద్ రీజియన్ ట్రాఫిక్ రద్దీకి జేబీఎస్ బస్టాండులో డిపోల వారిగా ప్రత్యేక ఆఫీసర్ లను ఏర్పాటు చెయ్యడం జరిగిందన్నారు. ప్రయాణికులు ముంద స్తుగా రిజర్వేషన్ చేసుకోవడం ద్వారా సౌకర్య వంతంగా, ఇబ్బందులు లేకుండా ప్రయాణించవచ్చని సూచించారు. టికెట్ బుకింగ్ సౌకర్యం ఆర్టీసీ ఆన్‌లైన్ వెబ్‌సైట్ టిఎస్ఆర్టిసి మొబైల్ యాప్‌లో అందుబాటులో ఉందని వివరించారు. ప్రయాణికులు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని,ఆర్టీసీ బస్సులలో సురక్షిత ప్రయాణం చేయాలని కోరారు.

## రెక్స్ ఫర్డ్ స్కూల్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు



టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గంలోని బీర్కూర్ పోతంగల్ మండల కేంద్రాలలో ఉన్నరెక్స్ ఫర్డ్ స్కూల్లో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు పూలు సేకరించి ఒక్కొక్క పువ్వేసి బతుకమ్మ లను పేర్చి ఆటపాటలతో కోలాటాలతో పండగను ఘనంగా నిర్వహించుకున్నారు. విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు అందంగా బతుకమ్మలను పేర్చి వారితో కోలాటాలను ఆడుతూ , పాడుతూ సంబరాలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు సాయి మాట్లాడుతూ తెలంగాణలోని ఆడపడుచులు ఎంతో ఇష్టంగా బతుకమ్మ పండుగ నిర్వహించుకుంటారని, అలాగే విద్యార్థులకు బతుకమ్మ ప్రాముఖ్యత గురించి వివరించడం జరిగిందని, ప్రతి సంవత్సరం పాఠశాలలో బతుకమ్మ సంబరాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కృష్ణ, లావణ్య, అనురాధ, హారిక, శైలజ , విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సలహాదారులను కలిసిన రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం



టైమ్స్ ఆఫ్ వార్త–భిక్కనూర్

రేషన్ డీలర్ల సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ హామీ ఇచ్చారు. శనివారం బిక్కనూర్ లో కలిసి సమస్యల పైన వినతి పత్రం అందజేశారు. తమకు రావలసిన కమిషన్ అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు నాగం సురేందర్, గౌరవ అధ్యక్షులు గౌరిశెట్టి రాజు, ప్రధాన కార్యదర్శి సంతోష్ రావు, బిక్కనూర్అధ్యక్షులు తాటిపల్లి చంద్రం, నవీన్, లక్ష్మీ రాజ్యం, గోపాల్ రెడ్డి, అశోక్, పాపయ్య, కర్నాల శీను, తదితరులు పాల్గొన్నారు.

## ఇందూర్‌లో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు...





టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్

తెలంగాణ సాంప్రదాయ సాంస్కృతికకు ప్రతీకగా నిలిచిన బతుకమ్మ పండుగను ముందస్తుగా బోధన్ పట్టణంలోని ఆచన్ పల్లిలో గల ఇందూర్ పాఠశాలలో శనివారం ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయినిలు, విద్యార్థినిలు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి పాఠశాల ఆవరణలో బతుకమ్మ పాటలు పాడుతూ కోలాటాలు ఆడారు.విద్యార్థినిల ఆటపాటలతో పాఠశాల కోలాహలంగా మారింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఈఓ నాగయ్య మాట్లాడుతూ.. సంస్కృతి సంప్రదాయాలకు మన తెలంగాణ రాష్ట్రం నిలయమైందన్నారు. రంగురంగుల పూలను దేవతగా కొలిచి పువ్వులనే బతుకమ్మగా పేర్చి గౌరమ్మను పెట్టి మన తెలంగాణలో దేవతగా కొలిచే బతుకమ్మ సంబరాలు నిర్వహించడం మన అదృష్టమని అన్నారు. ఇందూర్ పాఠశాల కరస్పాండెంట్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు కొడాలి కిషోర్ మాట్లాడుతూ.. తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టే పండగ బతుకమ్మ పండగ అని అన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు సాంస్కృతి సాంప్రదాయాలను తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు .తమ పాఠశాలలో ప్రతి సంవత్సరం ఘనంగా ముందస్తు బతుకమ్మ, దసరా సంబరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయినిలు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## నిత్య అన్నదాన ట్రస్ట్‌కు మహేష్ కుమార్ గౌడ్ రూ.లక్ష విరాళం



టైమ్స్ అఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

ఎస్‌జీఎస్ పద్మావతి నిత్య అన్నదాన ఇందూరు ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్య అన్నదాన ట్రస్టుకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ లక్ష రూపాయల విరాళాన్ని ప్రకటించారు. ఈ అన్నదాన కార్యక్రమం ఆయన చేతుల మీదుగా ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ భక్తులకు అన్నదానం వడ్డిస్తూ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం భక్తులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ఆకలితో ఎవరూ ఉండకూడదనే సంకల్పంతో ఈ అన్నదానం ప్రారంభమైందని, అన్నదానం కన్నా గొప్ప దానం మరొకటి లేదన్నారు. దేవుడిని నమ్మే వ్యక్తుల్లో నేను మొదటివాడినని, దేవుని ఆశీస్సుల వలననే నేను ఈ స్థాయికి చేరుకున్నానన్నారు. నా వంతుగా ట్రస్ట్ కి ఒక లక్ష వెయ్యి నూట పదహారు రూపాయలు విరాళం ఇస్తున్నట్లు ప్రకటించారు. సేవా దృక్పథంతో అన్నదానం కొనసాగించటం పేదల ఆకలి తీర్చే మహాదానం అని, సమాజంలోని ప్రతి ఒక్కరూ ఇలాంటి సేవా కార్యక్రమాలకు తోడ్పాటు అందించాలన్నారు. ట్రస్ట్ సభ్యులు అవసరం ఉన్నప్పుడు ప్రజలకు అండగా నిలుస్తారని నమ్ముతున్నానన్నారు. నిత్య అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఇందూరు ట్రస్ట్ సభ్యులను హృదయపూర్వకంగా అభినందించారు. అదేవిధంగా స్థానిక ఆలయంలో జరుగుతున్న అన్నదాన సేవలు, ఆలయ అభివృద్ధి తదితర అంశాలపై స్థానిక ఎమ్మెల్యేతో చర్చిస్తానని, అవసరమైతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కూడా మాట్లాడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీపిసిసి జనరల్ సెక్రటరీ రాం భూపాల్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ట్రస్ట్ సభ్యులు, స్థానిక ప్రముఖులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు..

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:



బాన్సువాడ మండలంలోని దేశాయిపేట గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు శనివారం నాడుఉత్సాహంగానిర్వహించారుబతుకమ్మలను అందంగా పేర్చి మహిళలు, ఉపాధ్యాయినులు, విద్యార్థినులు కలిసి సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ, కోలాటాలాడుతూ సంబరాల్లో పాల్గొన్నారు. స్థానికులు కూడా హాజరై వేడుకలను తిలకించారు. ఈసందర్భంగామహిళాఉపాధ్యాయులు మాట్లాడుతూ..తెలంగాణ సంస్కృతికి బతుకమ్మ పండుగ నిదర్శనంగా నిలుస్తోందన్నారు. ప్రతి ఏడాది బతుకమ్మ పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయాపాఠశాలలోఉపాధ్యాయులు విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కోట దుర్గమ్మ శరన్నవరాత్రి ఉత్సవాల కరపత్రాలను ఆవిష్కరించిన పోచారం

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:



బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని కోటగల్లి ప్రాంతంలో కొలువుదిరిన శ్రీ కోట దుర్గమ్మ ఆలయం శరన్నవరాత్రి ఉత్సవాల కరపత్రాలను శనివారం నాడు బాన్సువాడలోని అయిన స్వగృహంలో ఆయన కనకములచే ఆగ్రోస్ ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్ సమక్షంలో ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ కోట దుర్గమ్మ ఆలయ కమిటీ ప్రతినిధులు, అమ్మవారి భక్తులు, తదితరులు, పాల్గొన్నారు.

## వలిమా డిన్నర్ వేడుకల్లో పాల్గొన్న బొర్లం గ్రామ పెద్దలు....

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

బోధన్ పట్టణంలోని బాబా గార్డెన్లో జరిగిన బొర్లం గ్రామవాసి పార్టీ కార్యకర్త సయ్యద్ వహీద్ధ్మాతురు వలీమడిన్నర్శుభాకార్యంవేడుకల్లో పాల్గొని నూతన వధువరులకు శుభాకాంక్షలు తెలియజేసిన బొర్లం గ్రామ కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు, పెద్ద పట్లోళ్ల పర్వా రెడ్డి, రాజేశ్వర్ గౌడ్,గోపన్ పల్లి సాయిలు,సయ్యద్ జలీల్, మన్నే చిన్నసాయిలు,మన్నేరమేష్,డాక్టర్ సాయిలు, మన్నే సురేష్,సయ్యద్ మెహరాజ్, ఇమ్రాన్, సయ్యద్ అయ్యుబ్, తదితరులున్నారు.

## గిన్నిస్ రికార్డుల్లో బాన్సువాడ యువకుడు

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:



కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలం ఆదర్శ కాలనాకు చెందిన యువకుడు మచ్చ వంశీకృష్ణ గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించాడు. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన మోటారబుల్ రోడ్డు ఉమ్లింగ్ లా పాస్ (లడఖ్) ను అధిరోహించడం ద్వారా ఈ అరుదైన ఘనత సాధించాడు. సముద్ర మట్టానికి 19,024 అడుగుల ఎత్తులో ఉన్న ఈ ప్రదేశం సాహసయాత్రికులకు కఠిన సవాళ్లు విసురుతుంది. మంచు, కొండచరియలు విరిగిపడటం, తక్కువ ఆక్సిజన్ లభ్యత వంటి ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటూ వంశీకృష్ణ తన నలుగురు స్నేహితులతో కలిసి ఆగస్టు 16న ప్రారంభించిన యాత్రను విజయవంతంగా పూర్తిచేశాడు. అనుకున్న గమ్యానికి చేరుకున్న అనంతరం ఆయన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ఈ రికార్డు నాకు గౌరవం తెచ్చిపెట్టింది అని పేర్కొన్నాడు. తన కుమారుడు సాధించిన అరుదైన విజయంపై తల్లిదండ్రులు మచ్చ సంగీత, కొండలరావు హర్షం వ్యక్తం చేశారు. స్థానికులు, బంధుమిత్రులు, స్నేహితులు వంశీకృష్ణకు అభినందనలు తెలుపుతూ, భవిష్యత్తులో మరిన్ని రికార్డులు సాధించాలని ఆకాంక్షించారు.

## ఎస్ఆర్ఎన్‌కె ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబరాలు

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:



బాన్సువాడలోని ప్రభుత్వ ఎస్ఆర్ఎన్‌కె డిగ్రీ, పీజీ కళాశాలలో శనివారం బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. విద్యార్థులు రంగురంగుల పూలతో బతుకమ్మలను అలంకరించి పాటలు పాడుతూ కళాశాల ఆవరణను కళకళలాడించారు. ప్రిన్సిపాల్ బి. గంగాధర్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ మన చరిత్ర, సాంప్రదాయాలు, ప్రజల జీవన విధానానికి ప్రతీక. ఇది మహిళా శక్తిని ప్రతిబింబించే ప్రత్యేక పండుగ’ అని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉమెన్ ఎంపవర్‌మెంట్ కోఆర్డినేటర్ రఫీ యాస్మిన్, ఐక్యుఏసి, ఎన్సీసీ, ఎన్ఎస్ఎస్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. వేడుకల్లో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మ పండుగను మరింత ఆహ్లాదకరంగా మార్చారు.

## బీర్కూర్ ఎస్సై బదిలీ...

**బీర్కూర్ ఎస్సైగా మహేందర్...**

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

కామారెడ్డి జిల్లాలో ఐదుగురు ఎస్సైలను బదిలీలు చేస్తూ జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఉత్తర్వులు జారీ చేశారు. బీర్కూర్ ఎస్సై రాజశేఖర్ బదిలీ అయ్యారు. ఆయన కామారెడ్డి టౌన్‌హౌఅటాచ్ చేయగా, బీర్కూర్ కు మహేందర్ ఎస్సైగా వస్తున్నారు. ఏం ప్రకాష్ బాన్సువాడ టౌన్ ఎస్ఐగా, వికే రాములు బాన్సువాడ టౌన్ ఎస్సైగా . ఎం రాజయ్య కామారెడ్డి ఎస్ఐగా. ఆర్ దత్తాత్రేగౌడ్ దేవునిపల్లి ఎస్సైగా విధులు అప్పగిస్తూ ఎస్పి రాజేష్ చంద్ర ఉత్తర్వులు జారీ చేశారు.

## వాసవి హై స్కూల్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు..

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:



బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని వాసవి హై స్కూల్ ప్రైవేట్ పాఠశాల ఆవరణలో శనివారం నాడు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు పూలు సేకరించి ఒక్కొక్క పువ్వేసి బతుకమ్మ లను పేర్చి ఆటపాటలతో కోలాటాలతో పండగను ఘనంగా నిర్వహించుకున్నారు. విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు అందంగా బతుకమ్మలను పేర్చి వారితో కోలాటాలను ఆడుతూ , పాడుతూ సంబరాలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు శ్వేత మాట్లాడుతూ తెలంగాణలోని ఆడపడుచులు ఎంతో ఇష్టంగా బతుకమ్మ పండుగ నిర్వహించుకుంటారని, అలాగే విద్యార్థులకు బతుకమ్మ ప్రాముఖ్యత గురించి వివరించడం జరిగిందని, ప్రతి సంవత్సరం పాఠశాలలో బతుకమ్మ సంబరాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సంధ్యారాణి, శివాని తోపాటు , విద్యార్థులు పాల్గొన్నారు.


since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
21-09-2025
4

# బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేయాలి

**నేరస్తులకు శిక్ష పడితేనే నేరాల సంఖ్య తగ్గుతుంది**

**కన్విక్షన్ శాతం పెంచాలి**

**రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝా**



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**
నేరస్థులకు శిక్ష పడితేనే నేరాల సంఖ్య తగ్గుతుందని, బాధితులకు న్యాయం జరిగే విధంగా కోర్టు కానిస్టేబుళ్లు కృషి చేయాలని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిశోరే ఝా తెలిపారు. రామగుండం కమిషనరేట్ కార్యాలయంలో పెద్దపల్లి, మంచిర్యాల జోన్ లలో పనిచేస్తున్న కోర్టు డ్యూటీ అధికారులు, లైజనింగ్ అధికారులతో శనివారం సీపీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సిపి అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ, నేరస్థులకు శిక్షపడే విధంగా సాక్షులను ప్రవేశపెట్టి, ట్రయల్ సజావుగా జరిగేలా చూడాలని సూచించారు. కోర్టులో బాధితులకు న్యాయం జరిగే విధంగా మానవత్వంతో మెదలాలని, దోషులకు శిక్ష పడడంతో కోర్టు కానిస్టేబుళ్ల బాధ్యత చాలా కీలకమైదని తెలిపారు. నేరస్థులకు వారెంట్స్, సమన్లు సత్వరమే ఎగ్జిక్యూట్ అయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. కోర్టు ప్రాసిక్యూషన్‌కు సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు సంబంధిత స్టేషన్ హౌస్ అధికారికి తెలియజేయాలన్నారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ సలహాలు, సూచనలు పాటించాలని, కోర్టులో పెండింగ్‌లో ఉన్న ట్రయల్ కేసులు, వారెంట్లు, సమన్లు సీసీటీఎన్ఎస్‌లో డాటా ఎంట్రీ చేయాలని సూచించారు. బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటే బాధితులపై మనపై నమ్మకం పెరుగుతుందన్నారు. ఏదైనా నేరం చేసిన వారికీ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులకు తప్పకుండా శిక్షపడేలా కృషి చేయాలని తెలిపారు. ఈసందర్భంగా ఏప్రిల్ 26, 2022 జిల్లాలోని భీమారం గ్రామానికి చెందిన మూగ, చెవిటి అయినటువంటి మైనర్ అమ్మాయిని మానభంగం చేసిన ఫోక్సో కేసులో, శ్రీరాంపూర్ కి చెందిన, అనువాదకుడు కే యోసేపు కోర్ట్ లో బాధితురాలు తెలియపరచిన సైగలను అనువాదం చేసి, కోర్టు లో సాక్ష్యం చెప్పగా, ఈ కేసులో న్యాయమూర్తి నిందితునికి 20 సంవత్సరాల జైలు శిక్ష, 12500 జరిమానా, అదేవిధంగా బాధితురాలికి 7 లక్షల రూపాయల పరిహారాన్ని ఇవ్వవలసిందిగా తీర్పునిచ్చారు. ఈ కేసులో నిందితునికి శిక్ష పడడంలో కీలకమైన బాధితురాలి సాక్ష్యాన్ని అనువదించిన కే యోసేపు ను సీపీ అంబర్ కిషోర్ ఝా సన్మానించినారు. ఈకార్యక్రమంలో గోదావరిఖని ఏసిపి ఎం రమేష్, ఏఆర్ ఏసిపి ప్రతాప్, లీగల్ సెల్ ఇన్స్పెక్టర్ కృష్ణ, ఐటి సెల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ గౌడ్, సిసి ఆర్ బి ఎస్ఐ చంద్ర కుమార్, సిసి హరీష్ తో పాటు పెద్దపల్లి, మంచిర్యాలజోన్‌ల కోర్టు డ్యూటీ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి రూరల్:-**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇల్లు పథకంలో ఎంపికైన లబ్ధిదారులు త్వరగా ఇంటి నిర్మాణాన్ని పూర్తిచేసి, పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గందె రామచందర్ తెలిపారు. మండలంలోని చిర్రకుంట గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు పథకం లబ్ధిదారులు దుర్గం తార ఇంటి నిర్మాణంలో స్లాబ్ పూర్తయిన సందర్భంగా హౌసింగ్ శాఖ ఏఈ జోష్నా ఇంటి నిర్మాణాన్ని పరిశీలించి, మూడవ బిల్లు మంజూరుకై శనివారం ప్రతిపాదనలు పంపారు. ఈ సందర్భంగా రామచందర్ మాట్లాడుతూ, గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 10 సంవత్సరాల కాలంలో ఒక నిరుపేదకు సైతం ఇల్లు నిర్మించి ఇవ్వలేదని ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల అభ్యున్నతికి పాటుపడుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రమేష్ పాల్గొన్నారు.

## విద్యార్థులను మొబైల్ ఫోన్‌కు దూరంగా ఉంచాలి

**టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని**



నాగులవంచ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం తల్లిదండ్రుల సమావేశం జరిగింది. సమావేశానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ నవీన్‌బాబు మాట్లాడుతూ విద్యార్థులందరినీ మన పిల్లలుగా భావించి వారి భవిష్యత్తు కోసం ప్రతిరోజూ కాపాడుతూ, ఎదుగుదలకు మన వంతు కృషి చేయాలి' అని సూచించారు. కళాశాల ఏజీఎంఓ రాంబాబు మాట్లాడుతూ "విద్యార్థులు ముఖ్యంగా సెల్‌ఫోన్లు, మీడియా వలన చెడు అలవాట్లకు లోనవుతున్నారు. అవి అవసరమైనంత మేరకే వాడేలా తల్లిదండ్రుల పర్యవేక్షణ తప్పనిసరి" అని అన్నారు. సత్యసాయి ట్రస్ట్ సభ్యులు లింగయ్య మాట్లాడుతూ పిల్లలను సంస్కృతి, సంప్రదాయాలు పాటించేలా తీర్చిదిద్దాలని కోరారు. స్టూడెంట్ కౌన్సిలర్ వెంకటరెడ్డి మాట్లాడుతూ "పిల్లలకు శ్రమ విలువ, రూపాయి విలువ తెలియాలి. చదువుతో పాటు క్రీడలు, యోగ ద్వారా శారీరక, మానసిక ఆనందం కలిగేలా చేయాలి" అని సూచించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మల్లయ్య మాట్లాడుతూ "ఆధునిక సమాజం వలన ఏర్పడుతున్న మానసిక సమస్యలను ఎదుర్కొనేలా తల్లిదండ్రులు, అధ్యాపకులు విద్యార్థులను దారి చూపాలి అన్నారు. సీనియర్ అధ్యాపకులు వరప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు చెడు మాచాలకు అలవాటు పడకుండా కట్టడి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు అలు విజయ్, కృష్ణార్జున, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నూతన గేట్ వాల్ ఏర్పాటు



**టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని**
నాగులవంచ గ్రామంలో అంబటి ఫిల్లింగ్ స్టేషన్ వద్ద ఉన్న గేట్ వాల్ చెడిపోయి యన్ యస్ పి క్వార్టర్స్ లైన్ కు మిషన్ భగీరథ మంచినీటి సరఫరా నిలిచి పోవడం తో పంచాయతీ కార్యదర్శి బుద్దే చిరంజీవి దృష్టికి రాగా,వెంటనే స్పందించి నూతన గేట్ వాల్ ను ఏర్పాటు చేపించడం జరిగింది. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## స్టాండర్డ్ డైజేషన్ సమావేశానికి ముందే లాభాలు ప్రకటించాలి





**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**
కోలిండియాలో సెప్టెంబర్ 22న జెబిసిసిఐ స్టాండర్డ్ డైజేషన్ కమిటీ సమావేశం నిర్వహిస్తుండగా, ఈ సమావేశానికి ముందే సింగరేణి యాజమాన్యం గత ఆర్థిక సంవత్సరం సింగరేణికి వచ్చిన లాభాలను ప్రకటించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు) రాష్ట్ర కార్యదర్శి, వేజ్ బోర్డు సభ్యుడు మంద నరసింహారావు, ఆల్ ఇండియా కోల్ వర్కర్స్ ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి అల్లి రాజేందర్, ఎస్సిఈయు (సిఐటియు) బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకటస్వామి లు శనివారం ప్రకటనలో డిమాండ్ చేశారు. న్యూఢిల్లీ సెప్టెంబర్ 22న కోల్ ఇండియాలో ఈ జరగనున్న స్టాండర్ డైజేషన్ సమావేశంలో పిఎల్ఆర్ కు బోనస్ సంబంధించిన చర్చ జరగనుండగా, ఈ సమావేశంలో కోల్ ఇండియా, సింగరేణికి సంబంధించిన లాభాలు తెలియజేసిన తరువాతనే బోనస్ పై చర్చ జరుగుతుందన్నారు. ఇప్పటికే కోల్ ఇండియా యాజమాన్యం లాభాలను ప్రకటించగా, సింగరేణి యాజమాన్యం మాత్రం ఇప్పటివరకు లాభాలను ప్రకటించలేదని తెలిపారు. ఈ సమావేశానికి ముందే సింగరేణిలో లాభాలను సింగరేణి యాజమాన్యం ప్రకటించాల్సిన అవసరం ఉందని, అలా ప్రకటించకుండా ఈ సమావేశంలో హాజరు కావడం సరైనది కాదన్నారు. సింగరేణి యాజమాన్యం సమావేశానికి ముందే సింగరేణి సంస్థకు వచ్చిన లాభాలను తెలుపాలని సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా సింగరేణి లోని అన్ని యూనియన్లు డిమాండ్ చేసిన మేరకు దసరా సెలవు మార్పుపై యాజమాన్యం స్పందించాలన్నారు.

## పిడిఎస్ బియ్యం పట్టివేత

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**
మండలంలోని రామకృష్ణాపూర్ రవీంద్రఖని రైల్వే స్టేషన్ నుండి మహారాష్ట్రకు అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యాన్ని శనివారం మండల తహశీల్దార్ పి సతీష్ కుమార్ స్వాధీనం చేసుకున్నారు. ఈసందర్భంగా మండల తహశీల్దార్ సతీష్ కుమార్ మాట్లాడుతూ, రైలు మార్గంలో మహారాష్ట్రకు అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యాన్ని పట్టుకోవడం జరిగిందని తెలిపారు. పిడిఎస్ బియ్యాన్ని రవాణా చేసినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## తెలంగాణ సంస్కృతికి నిదర్శనం బతుకమ్మ పండుగ



**టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**
మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని వర్సటైల్ స్కూల్ లో శనివారం ముందస్తు బతుకమ్మ పండుగల సంబరాలను విద్యార్థినిలు, మహిళా ఉపాధ్యాయులు జరుపుకున్నారు. మొదటి రోజు బొడ్డెమ్మ పేరుతో ప్రారంభమయ్యే ఈ పండుగలు మహిళలు తొమ్మిది రోజులు వివిధ పూలతో అలంకరించి బతుకమ్మగా పేర్చి పండగలు జరుపుకుంటారని వర్సటైల్ ప్రిన్సిపాల్ మహమ్మద్ ఖాలిద్ పాషా అన్నారు. తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా బతుకమ్మ పండుగ పాటలు పాడుతూ ప్రతి గ్రామగ్రామాన పల్లె, పట్టణాలు నగరాలలో పండుగ ఉత్సవాలు జరుపుకుంటారన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినులు వివిధ పూలతో తయారుచేసిన బతుకమ్మను పాఠశాల ఆవరణంలో బతుకమ్మా... బతుకమ్మా... అంటూ పాటలు పాడి విద్యార్థీనులు ఉత్సాహభరితంగా బతుకమ్మ ఆటలు ఆడారు.

## ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**
తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలలో భాగమైన ముందస్తు బతుకమ్మ పండుగ సంబరాలు శనివారం పట్టణంలోని ఫిల్టర్ బెడ్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల మహిళ ఉపాధ్యాయులు, విద్యార్థినులు తీరొక్క పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, పసుపు కుంకుమలతో భక్తిశ్రద్ధలతో గౌరమ్మను పూజించి, ఆటపాటలతో బతుకమ్మను కొలిచారు. ఈ సందర్భంగా మహిళా అధ్యాపకులు, విద్యార్థినులు, విద్యార్థులు అందరూ బతుకమ్మ ఆటపాటలతో హోరెత్తించారు. బతుకమ్మ పాటలకు తగ్గట్టుగా నృత్యాలు చేస్తూ కార్యక్రమాన్ని ఆద్యంతం ఆనందోత్సాహాల నడుమ జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ, ప్రపంచంలోనే పువ్వుల పేరుతో పండుగ నిర్వహించుకునే ఏకైక పండుగ రాష్ట్రంలో బతుకమ్మ పండుగ అని తెలిపారు. విద్యార్థులకు మన సంస్కృతి సాంప్రదాయాలు తెలిపేందుకే బతుకమ్మ పండుగ వేడుకలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ సద్దుల బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. పండుగ సెలవులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్య శ్రీనివాసా చారి, ఉపాద్యాయులు ఉమాదేవి, భీంపుత్ర శ్రీనివాస్, లలిత, రవి, మంజుల, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.



## ఆత్మహత్యలు చేసుకున్న కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

**టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం**



యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం పుట్టపాక గ్రామానికి చెందిన వర్కాల వేణుగోపాల్, పానుగంటి క్రాంతి, అప్పం యాదమ్మ కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని అఖిల భారత పద్మశాలి సంఘం (ABPS) నాయకులు డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా నేతన్న యాత్ర చైర్మన్, ABPS పొలిటికల్ వింగ్ చైర్మన్ బొల్ల శివశంకర్, జనరల్ సెక్రటరీ డా. సమత, మహిళా విభాగ అధ్యక్షులు దుషాంతల, ప్రధాన కార్యదర్శి సునీత, హ్యాండ్లూమ్ విభాగానికి చెందిన తిరుమల మాట్లాడుతూ "చేనేత కార్మికుల సమస్యలను ప్రభుత్వం పూర్తి స్థాయిలో పరిష్కరించాలి. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి" అని డిమాండ్ చేశారు. గట్టుప్పల్, పుట్టపాక గ్రామాలకు చెందిన చేనేత కార్మికులు ఆత్మహత్య చేసుకోవడం ఆందోళన కలిగించే అంశమని పేర్కొన్నారు. "ఆప్టస్ బ్యాంకు వేధింపుల కారణంగా ప్రాణాలు తీసుకున్న అప్పడం యాదమ్మతో పాటు మరికొంత మందికి రాష్ట్ర ప్రభుత్వం రూ.25 లక్షల పరిహారం అందించాలి అని వారు స్పష్టం చేశారు. అప్పుల భారంతో బాధపడుతున్న చేనేత కార్మికులను, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారిని ప్రభుత్వమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికుల సమస్యల పరిష్కార దిశగా చర్యలు చేపట్టాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# గొర్ల కాపరులపై అటవీ అధికారుల వేధింపులు నిలిపి వేయాలి

**కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడు గుంట శ్రీశైలం**

**రాష్ట్ర మంత్రి వివేక్ వినతి పత్రం అందజేత**

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**
చెన్నూరు నియోజకవర్గంలో గొర్లు, మేకలు కాపరులపై అటవీ శాఖ అధికారుల వేధింపులు, దాడులు నిలిపివేయాలని కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడు గుంట శ్రీశైలం కోరారు. ఈ మేరకు శనివారం హైదరాబాద్ లో రాష్ట్ర కార్మిక, మైనింగ్, ఉపాధి కల్పన శాఖ మంత్రి, చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీశైలం మాట్లాడుతూ, నియోజకవర్గ వ్యాప్తంగా గొర్లు, మేకలను మేపేందుకు అడవిలోకి అనుమతులు ఇవ్వాలని మంత్రిని కోరారు. అడవిలోకి అధికారులు అనుమతి ఇవ్వకపోవడంతో గొర్లు, మేకల వృత్తిదారులు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని వివరించారు. వారి ఉపాధిని దృష్టిలో పెట్టుకొని, అటవీ శాఖ అధికారుల వేధింపులు నిలిపివేసేలా చర్యలు చేపట్టి, వారికి జీవనోపాధి కల్పించాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి వివేక్ నియోజకవర్గంలో గొర్లు, మేకల కాపరులపై అటవీ అధికారులు దాడులు నిలిపివేసి, గుర్లు మేకలు అడవిలో మేతకు అనుమతించేలా చర్యల చేపట్టాలని జిల్లా అటవీ అధికారులకు ఫోన్ లో ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా జిల్లాలో గొల్ల కురుమల భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని కోరగా, మంత్రి వివేక్ స్పందిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి, జిల్లాలో స్థలాన్ని కేటాయించడం జరుగుతుందని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో



కాంగ్రెస్ నాయకులు మంద తిరుమల్ రెడ్డి, వెల్ది సాయి లు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (18-09-2025)_times of varha main (13-2).qxd 9/21/2025 6:00 AM Page 5



## ఇందిరమ్మ మైనారిటీ మహిళ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా అల్పసంఖ్యాక సంక్షేమ అధికారి నీరటి రాజేశ్వరి

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

ఇందిరమ్మ మైనారిటీ మహిళ యోజన పథకం కింద పేద ముస్లిం మహిళలకు మోపెడ్ బైక్, ఈ -బైక్, 50 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించేందుకు అర్హత గల అభ్యర్థు ల నుండి ఆన్ లైన్ లో దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా అల్పసంఖ్యాక సంక్షేమ అధికారి నీరటి రాజేశ్వరి ప్రకటనలో తెలిపారు. రేవంత్ అన్నకా భరోసా మిస్కినో కే లియే పథకం కింద అందిస్తున్న మోపెడ్ బైక్, ఈ -బైక్ కొరకు అభ్యర్థులు ఫకీర్, దూదేకుల, బలహీన ముస్లిం వర్గానికి చెందిన వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుదారులు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఆహార భద్రతా కార్డు చిరునామా రుజువుగా తప్పనిసరిగా జత చేయాలని, 21 -55 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండాలని తెలిపారు. ఒక కుటుంబానికి ఒకసారి మాత్రమే పథకం వర్తిస్తుందని, గత 5 సంవత్స రాలలో టిజిఎంఎఫ్సి నుండి ఆర్థిక సహాయం పొందలేదని అఫిడవిట్ సమర్పించాలని తెలిపారు. ఇందిరమ్మ మైనారిటీ మహిళ యోజన పథకం క్రింద 50 వేల రూపాయల కొరకు అభ్యర్థులు మైనారిటీ (ముస్లిం, సిక్కు, బౌద్ధ, జైన, పార్సీలు) సమాజానికి చెందిన వారై ఉండాలని, అత్యంత పేద, అవసరమైన మహిళలు, వితంతువులు, విడాకులు పొందిన వారు, అనాధలు, ఒంటరి మహిళలకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందన్నారు. ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఆహార భద్రతా కార్డు చిరునామా రుజువుగా తప్పనిసరిగా జత చేయా లన్నారు. దివ్యాంగులకు జిల్లాలోని మొత్తం లక్ష్యాలలో 5 శాతం రిజర్వేషన్ కేటాయించడం జరుగుతుందని, 21-55 సంవత్సరాల మధ్య వయస్సు ఉండాలని, ఒక కుటుంబానికి ఒకసారి మాత్రమే ఆర్థిక సహాయం అందించబడుతుందని తెలిపారు. అభ్యర్థుల కనీస విద్యార్హత 5వ తరగతి ఆపైన ఉండాలని, గత 5 సంవత్సరాలలో టిజిఎంఎఫ్సి నుండి ఆర్థిక సహాయం పొందలేదని స్వయంగా డిక్లరేషన్ ఇవ్వాలని సూచించారు. వివాహితులైతే భర్త ఆధార్, అవివాహితులైతే తల్లితండ్రుల ఆధార్ తప్పనిసరిగా జత చేయాలని, దరఖాస్తుదారు, వారి ఆధారపడిన వారి వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాలలో 1 లక్ష 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాలలో 2 లక్షల రూపాయల లోపు ఉండాలన్నారు. రాయితీ ఒకసారిగా మాత్రమే ఆర్థిక సహాయం రూపంలో ఇవ్వబడుతుందని తెలిపారు. దరఖాస్తు ప్రక్రియలో పారదర్శకత కోసం ఆన్ లైన్ లో %స్త్రశీఎఎఎం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ% వెబ్ సైట్ లో అక్టోబర్ 6వ తేదీ వరకు దరఖాస్తు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. వివరాలకు 8555841417 నెంబర్ లో సంప్రదించవచ్చునని తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## వివిడిసి కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

### వోల చందమామ బతుకమ్మ పాట ఆవిష్కరణ

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**





జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని వివేకవర్ధిని డిగ్రీ, పీజీ కళాశాలలో శనివారం ముందస్తు బతుకమ్మ పండగ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు బతుకమ్మ లను వివిధ రకాల పూలతో పేర్చి, బతుకమ్మ ఆటపాటలతో బతుకమ్మను కొలిచారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ, విద్యార్థులకు విద్యతో పాటు మన సంస్కృతి సంప్రదాయాలను తెలెపి విదంగా ప్రతి సంవత్సరం బతుకమ్మ సంబరాలను కళాశాలలో ముందస్తుగా నిర్వహిస్తామని తెలిపారు. కళాశాల కరస్పాండెంట్ చంద్రమోహన్ గౌడ్ ఉదారి మాట్లాడుతూ, దేశంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకంగా వివిధ రకాల పూవ్వులతో ఆడపడుచులు బతుకమ్మను భక్తి శ్రద్ధలతో 9 రోజులపాటు వేడుకలు ఘనంగా నిర్వహించుకుంటామని తెలిపారు. జిల్లాలోని ప్రతిఒక్కరూ ఆనందోత్సవాల నడుమ సద్దుల బతుకమ్మను , దసరా వేడుకలను ఘనంగా జరుపుకోవాలన్నారు. అనతరం కళాశాల విద్యార్థులతో సురేష్ నరేడ్ల నిర్మించిన వోల చందమామ బతుకమ్మ పాటను డాక్టర్ భవాని, విద్యార్థులు చేతులమీదుగా డైరెక్టర్, కొరియోగ్రాఫర్ సునార్కర్ రాంబాబు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు షరీనా, పవిత్ర , శ్రీలేఖ, చైతన్య , చిరంజీవి, సమీర్ , సతీష్ , విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన ఆదర్శ పాఠశాల విద్యార్థులు

### ఘనంగా ముందస్తు బతుకమ్మ వేడుకలు

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**





పట్టణంలోని ప్రభుత్వ ఆదర్శ (మోడల్) పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయి పెన్కాక్ సిలట్ మార్షల్ ఆర్ట్స్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాలలో పాఠశాల ప్రిన్సిపల్ సారా తస్నీమ్ అభినందించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఈ జాతీయ స్థాయి పోటీల్లో జూనియర్ కేటగిరి 50 కేజీల విభాగంలో పాఠశాలలో 9 తరగతి చదువుతున్న విద్యార్థి మణిదీప్, 55 కేజీల విభాగంలో పదో తరగతి చదువుతున్న కార్తికేయ లు ఎంపికైయ్యారని తెలిపారు. పాఠశాలలో చదువుతోపాటు క్రీడలకు ప్రాముఖ్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. క్రీడలతో విద్యార్థి మానసిక, శారీరక స్థితి అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఇలాంటి క్రీడలతో భవిష్యత్తులో వారికి ఉన్నత విద్య అభ్యసించడానికి, ఉద్యోగాలు సాధించడానికి ఉపయోగపడతాయన్నారు. అనంతరం పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తంగేడు పూల తో పాటు వివిధ రంగుల పూలను బతుకమ్మను అలంకరించి, పసుపు కుంకుమలతో గౌరమ్మ లను పూజించి, బతుకమ్మ ఆటపాటలతో అమ్మవారిని కొలిచారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ సారా తస్నీమ్ మాట్లాడుతూ, ప్రపంచంలోనే పువ్వులను దేవతగా భావించి, తెలంగాణలో జరుపుకునే గొప్ప పండుగ బతుకమ్మ పండుగ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోచ్ రంగు శ్రీనివాస్, పిడి చిన్నక్క, పాఠశాల మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి నివారణ దిశగా ప్రభుత్వం చర్యలు



### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

క్షయ వ్యాధి నివారణకు ప్రభుత్వం చర్యలు చేపడుతుం దని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాల యాల భవన సముదాయంలోని కలెక్టర్ కార్యాలయ ఆవరణలో బ్రౌస్ స్వచ్ఛంద సంస్థ సౌజన్యంతో టిబి వ్యాధిగ్రస్తులకు పోషకాహార కిట్లను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అనిత, ప్రోగ్రాం అధికారి సుధాకర్ నాయక్ లతో కలిసి అందజేశారు. ఈ సం దర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జిల్లాలో టిబి వ్యాధి నివారణకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని, ప్రధానమంత్రి టిబి ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛంద సంస్థల సహకార ంతో వ్యాధిగ్రస్తులకు పోషకాహార కిట్లను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. టిబి వ్యాధిగ్రస్తుల సంక్షేమంలో భాగంగా బ్రౌస్ స్వచ్ఛంద సంస్థ వారు 350 పోషకాహార కిట్లను అందించడం అభినంద నీయమని తెలిపారు. ఈ కిట్లలోని మందులతో పాటు పోషక ఆహారం, వ్యాధి నిరోధక శక్తి పెరుగుదల, వ్యాధి నుండి కోలుకోవడం జరుగుతుందని, వ్యాధిగ్రస్తులు క్రమం తప్పకుండా వినియోగించాలని తెలిపారు. వ్యాధిగ్రస్తులు 3 నెలలకు ఒకసారి వైద్యులను సం ప్రదించి వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలని, మం దులను క్రమం తప్పకుండా వినియోగించాలని తెలిపారు. జిల్లాలో 797 పాజిటివ్ కేసులు ఉన్నాయని, వ్యాధిగ్రస్తుల వివరాలను నిక్షయ మిత్ర పోర్టల్ లో నమోదు చేయాలని, తద్వారా మరింత మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. అనం తరం 10 మంది వ్యాధిగ్రస్తులకు పోషకాహార కిట్లను పంపిణీ చేశారు. మిగతా కిట్లను ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వ్యాధిగ్రస్తులకు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రౌస్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ వెంకట శ్రీధర్, సంస్థ ప్రతినిధులు, టిబి సమన్వయకర్త సురేందర్, మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఏరియా జిఎంతో సమావేశమైన మున్సిపల్ కమిషనర్

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**



సింగరేణి ఏరియా నూతన జనరల్ మేనేజర్ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఎన్ రాధాకృష్ణ ను శనివారం పట్టణ మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు ఏరియా జిఎం కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి ఆయనతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణను శాలువాతో ఘనంగా సన్మానించి, శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డులలో అభివృద్ధి పనులకు సింగరేణి యాజమాన్యం సహకరించాలని కోరారు.

## పూలను పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణది

### ప్రకృతి వరప్రసాదంగా బతుకమ్మ పండుగ

### ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.రవీందర్

### వర్ధన్నపేట ప్రభుత్వ పాఠశాలలో అంబరాన్నంటిన బతుకమ్మ వేడుకలు

వర్ధన్నపేట,సెప్టెంబర్20,టైమ్స్ఆఫ్ వార్త:





పూలను పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణది అని వర్ధన్నపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.రవీందర్ అన్నారు. వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యా యురాలు డి.రాజకుమారి ఆధ్వర్యంలో బతుకమ్మ రంగురంగుల పూలతో విద్యార్థులు బతుకమ్మను పేర్చారు. అనంతరం బతుకమ్మ చుట్టూ బతుకమ్మ లను ఏర్పాటు చేసి, బతుకమ్మ పాటలతో నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయుడు నాగబెల్లి రవీందర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రకృతి వరప్రసాదంగా బతుకమ్మ పండుగను భావిస్తారన్నారు. ఆడపడుచులకు ఈ పండుగ ప్రత్యేకమని అన్నారు. ప్రతి ఒక్కరూ సంతోషంగా వేడుకలు జరుపుకోవాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బ్యాల బెట్రిసు, ఏం.అనిత, ఎండి. రహీం, తాళ్లపల్లి శ్రీనివాస్, గుడికందుల సురేష్, గాయల సుమన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులలో నైపుణ్యాన్ని వెలికి తీయాలి

### పట్టణ మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు

### కార్మెల్ పాఠశాలలో ఘనంగా స్కిల్స్ స్పార్క్లింగ్ డే

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**

విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతలను, నైపుణ్యాన్ని వెలికి తీసేలా వారిని ప్రోత్సహి ంచాలని పట్టణ మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజులింగు తెలిపారు. పట్టణంలోని కార్మెల్ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన స్కిల్స్ స్పార్క్లింగ్ డే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల్లో నిక్షిప్తమైన సృజనాత్మకతను వెలికి తీసేలా నూతన ఆవిష్కరణలు రూపొందించేల ఉ పాధ్యాయులు కృషి చేయాలన్నారు. విద్యార్థులు సెల్ ఫోన్ల వాడకాన్ని తగ్గిస్తూ, నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలని సూచించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం జేవియర్ రెక్స్ మాట్లాడుతూ, పిల్లల లోని సృజనాత్మకతను వెలికితీస్తూ, పాఠ్యపుస్తకాల సారాన్ని నిజ జీవితంలో ఎలా అన్వయించుకోవాలో తెలియజేయడం కోసమే స్పార్క్లింగ్ డే కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం పాఠశాలలో ముందస్తుగా బతుకమ్మ సంబరాలను నిర్వహిస్తూ, విద్యార్థుల్లో నూతన ఉత్సాహాన్ని నింపుతూ, పండుగ ప్రాముఖ్యత ను తెలియజేశారు. అనంతరం విద్యార్థులకు వివిధ క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆకెనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బతుకమ్మ సంబరాలు

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**



జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలోని ఆకెనపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శనివారం తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలలో భాగమైన ముందస్తు బతుకమ్మ పండుగ సంబరాలను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి జేరిపోతుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల విద్యార్థులు రంగురంగుల తీరొక్క పూలను తెచ్చి, పాఠశాల ఆవరణంలో మహిళలచేతమ బతుకమ్మలను పేర్చి , కుంకుమ పసుపులతో గౌరమ్మను పూజించి, అనంతరం బతుకమ్మ పాటలకు తగ్గట్టుగా నృత్యాలు చేస్తూ, ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు రాజేశ్వరి జేరిపోతుల మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాల పండుగలను నిర్వహించుకోవాలని విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జ్యోతి కుదురుపాక, విద్యార్థుల తల్లిదండ్రులు కే వెంకటమ్మ, పి అనూష, బానమ్మ, సత్యమ్మ, వైద్య సిబ్బంది తిరుమల, పుష్పలతా, అంగన్వాడీ టీచర్స్, డి సత్యమ్మ, వరలక్ష్మి,ఎస్ పద్మ, ఎన్ శంకరమ్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం కోల్ కంట్రోలర్ ఆర్గనైజేషన్ జిఎం డివి సుబ్రహ్మణ్యం సేవలు మరువలేనివి

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**



సింగరేణి కొత్తగూడెం కోల్ కంట్రోలర్ ఆర్గనైజేషన్ జనరల్ మేనేజర్ గా డివి సుబ్రహ్మణ్యం సింగరేణికి అందించిన సేవలు మరువలేనివని ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ కొనియాడారు. సెప్టెంబర్ 30న పదవీ విరమణ పొందబోతున్న కొత్తగూడెం కోల్ కంట్రోలర్ ఆర్గనైజేషన్ జనరల్ మేనేజర్ డివి సుబ్రహ్మణ్యం శనివారం ఏరియాలో పర్యటించగా, ఏరియా జిఎం కార్యాలయంలో ఆయనను ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ, జిఎం కార్యాలయ హెచ్వోడీ లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. అనంతరం ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ మాట్లాడుతూ, ప్రతి ఒక్క ఉ ద్యోగికి పదవి విరమణ అనివార్యమని తెలిపారు. పదవి విరమణ అనంతరం ఆయన ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవనం కొనసాగించాలని ఆకాంక్షించారు. సింగరేణిలో ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జిఎం విజయ్ ప్రసాద్, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్,డిజిఎం ఈ అండ్ ఎం బాలాజీ భగవతి జా,కేకే ఓసిపి ప్రాజెక్ట్ అధికారి మల్లయ్య, శాంతిఖని గ్రూప్ ఏజెంట్ ఖాదీర్, ఏరియా రక్షణాధికారి భూశంకరయ్య, వర్క్ షాప్ డిజిఎం దూప్ సింగ్, ఐఈడి ఎస్ఈ కే కిరణ్ కుమార్, డిజిఎం ఎఫ్ అండ్ ఏ ఆర్విఎస్ఆర్కె ప్రసాద్, పర్చేస్ అధికారి బాబు, క్వాలిటీ అధికారి ప్రదీప్, ఐటి డివై మేనేజర్ రవి, ఏరియా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా ముందస్తు బతుకమ్మ వేడుకలు

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**



పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో ముందస్తుగా తెలంగాణ సంప్రదాయ పండుగ బతుకమ్మ పండుగ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఎం రమేష్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సంస్కృతి సంప్రదాయంలో ఒకటైన పండుగ బతుకమ్మ పండుగ అని తెలిపారు. పండుగ విశిష్టత విద్యార్థులకు తెలియజేయాలనే ఉద్దేశ్యంతో పాఠశాలలో బతుకమ్మ వేడుకలు నిర్వహిం చామన్నారు. పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు అమ్మవారి, వేశాధారణలతో ఆకట్టుకున్నారు. విద్యార్థులు బతుకమ్మ పాటలపై నృత్యం చేస్తూ, కోలాటం ఆటలు, బతుకమ్మ పాటలతో ఆనందోత్సవాలతో వేడుకలు నిర్వహిం చారు. ఈ ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులను పాఠశాల యాజమాన్యం డైరెక్టర్ శ్రీవిద్య, చైర్మన్ మల్లంపల్లి శ్రీధర్,ఏజీఎం అరవింద్ రెడ్డి, కోఆర్డినేటర్ నాగరాజు లు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ నాగేశ్వరరావు,సి బ్యాచ్ ఇంచార్జ్ లావణ్య, ప్రైమరీ, ప్రీ ప్రైమరీ ఇంచార్జిలు నూకల. సునీత,తిరుమల, ఉపాధ్యాయ బృందం, పిఈటి శివాని, డాన్స్ మాస్టర్ సునార్కర్ రాంబాబు విద్యార్థులు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
21-09-2025


# చరిత్ర కాలగర్భంలో కలిసిపోతున్న బీఆర్ఎస్

**కాంగ్రెస్‌ని ప్రశ్నించే నైతిక హక్కు కేటీఆర్ కు లేదు..**

**కేటీఆర్ గొంతు చించుకొని అరిచినా, బట్టలు విప్పుకున్నా**

**బిఆర్ఎస్‌ను ప్రజలు నమ్మరు**

**టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**




టైమ్స్ ఆఫ్ వార్త-కూకట్ పల్లి

గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై మాట్లాడిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను ప్రజలెవరూ నమ్మే పరిస్థితిలో లేరని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. రాజీనామాలు చేయమని చెబుతున్నారని, మీ హయాంలో నీతులు ఎందుకు గుర్తుకు రాలేదని ప్రశ్నించారు. ప్రజలను రెచ్చగొట్టడమే కేటీఆర్ పనిగా పెట్టుకున్నారని, ఉద్యమం పేరుతో రెచ్చగొట్టి పబ్బం గడుపుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించే నైతిక హక్కు కేటిఆర్ కు ఉందా ? ప్రజాస్వామ్యం ని కూని చేసి భ్రష్టు పట్టించిన దుర్మార్గులు మీరు కేటిఆర్ అని అన్నారు. రేవంత్ రెడ్డి ఎమ్మెల్యేలను చోరీ చేశారని కేటిఆర్ అంటుండు మేము కాంగ్రెస్ పార్టీలో చేరలేదు, బి ఆర్ ఎస్ లో ఉన్నామని ఎమ్మెల్యేలే చెప్తున్నారు, అలా అనడానికి కేటిఆర్ కు సిగ్గు ఉండాలి. కేటీఆర్.. మీ హయాంలో కోట్ల రూపాయలతో సంతలో పశువులగా 36మందిని మీరే కొన్నారు. అందుకే ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించలేదా..? పార్టీ ఫిరాయింపులపైన ఆయన ఆమరణ నిరాహార దీక్ష చేసినా జనం కన్నెత్తి కూడా చూడరు అన్నారు. కేటీఆర్..ఆ రోజు మీరెందుకు ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించలేదు..? ముగ్గురు ఎంపీలు, 16 మంది ఎమ్మెల్సీలను మీ పార్టీలో చేర్చుకున్నప్పుడు నీకు ఈ సంగతులు తెలియవా..? పదేళ్లలో బీఆర్ఎస్ పార్టీ 39 మంది ఎమ్మెల్యేలను బీఆర్ఎస్ లో చేర్చుకుంది. ప్రజాస్వామ్యం ఖుని చేసి భ్రష్టు పట్టించిన దుర్మార్గులు మీరు కేటిఆర్ మరీ కేసీఆర్ కొడుకు కూతురు ని డిబార్ చేసారని ప్రజలు అనుకుంటున్నారు. రాష్ట్ర పరువు తీసింది నీ చెల్లె, నీ చెల్లెని డిబార్ ఎందుకు చేసావో ప్రజలకు చెప్పు కేటిఆర్. గ్రూప్1 పోస్ట్ కు 3కోట్లు తీసుకున్నారని వాళ్ళ తల్లిదండ్రుల ఉసురు పోసుకుండు కేటిఆర్. యూరియా కోరత దేశ వ్యాప్తంగా ఉన్నదని తెలిసి కూడా బీజేపీ, బిఆర్ఎస్ ప్రభుత్వం పై అబద్ధ ప్రచారం చేస్తున్నారు. జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజారిటీ తో గెలుస్తుంది కేటిఆర్ గుర్తు పెట్టుకోవాలి. మొదటి ఐదు సంవత్సరాలు మీ హయాంలో మంత్రి వర్గంలో మహిళా మంత్రి లేదు అని, మీరు ఒక్క సంవత్సరంలోనే బాండ్ల రూపంలో 500 కోట్లు దోచుకున్నారు కేటిఆర్! తల, తోక లేకుండా కట్టిన ప్రాజెక్టు కాళేశ్వరం అని, ప్రాజెక్టు కమిషన్ల కోసమే కట్టారు. హరీష్ రావు కాళేశ్వరం పై విచారణ అపమని పిరికొడి లాగా కోర్టు చుట్టూ తిరుగుతుండు. బావ, బామ్మర్ది హరీష్ రావు, కేటిఆర్ ల చిన్న మెదడు చితికిందని, తుమ్మిడీ హట్టి ప్రణాళిక మొదలవలేదు, హరీష్ రావు అప్పుడే దోపిడీ అంటున్నారు. నీకు, నీ పార్టీకి ఇక బతుకు లేదు భవిష్యత్తు లేదు..మీ నాయన నువ్వు ఫెయిల్యూర్ మీ చెల్లె మాటలకు జవాబు చెప్పు. ఆడ పిల్ల మీద దాడి చేయకుండా ముందు మీ కుటుంబ పంచాయితీ ని పరిష్కరించుకో కేటిఆర్. అవినీతి చేసిన మిమ్ముల్ని ఫామ్ హౌస్ లో దాక్కున్నా, ఎలుక బొక్కలో దాక్కున్నా గుంజుకొచ్చి బొక్కలో వేస్తాం, అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు అన్నారు. కేటీఆర్ ఇంకా పిచ్చిపిచ్చి మాటలు మాట్లాడుతూ, ఈ ఎన్నికల్లో మేమే గెలుస్తాము అని, కేటీఆర్ అనడం విడ్డూరంగా ఉంది. ఓట్ చోరీ జరిగిందని రాహుల్ గాంధీ యువతను మేల్కొలుపుతున్నాడు, ప్రజల్లో చైతన్యం తీసుకువస్తుందని, ఇటు ఎన్నికల కమిషన్, అటు బిజెపి చేస్తున్న మోసాలకు అడ్డుకట్ట పడేవరకు ఉద్యమం ఆగదు అని అన్నారు. మీరు రాష్ట్రాన్ని దోచుకుని, భ్రష్టు పట్టించినా సీఎం రేవంత్ రెడ్డి పాలనను గాడిలో నడిపిస్తుండు అని, 2047 వరకు తెలంగాణ రాష్టాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తుండు అన్నారు..

## ఘనంగా ఎడ్ల రంజిత్ పుట్టినరోజు వేడుకలు..



**శుభాకాంక్షలు తెలిపిన జర్నలిస్ట్ లు..**


టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం భాగ్యనగర్ కాలనీ లో టి న్యూస్ రిపోర్టర్ ఎడ్ల రంజిత్ పటేల్ జన్మదిన వేడుకలు ఆంధ్రప్రభ పత్రిక కూకట్ పల్లి జోన్ ఇంచార్జి దాసరి రాహుల్ ప్రదీప్ ఆధ్వర్యంలో, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ నాయకులు తెల్ల హరికృష్ణ, పత్రికా విలేఖర్ల సమక్షంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, జర్నలిస్ట్ హరికృష్ణ మాట్లాడుతూ.. సమాజ సేవలో ఎల్లప్పుడూ ముందుండి, మీడియా రంగంలో సమాజ శ్రేయస్సు కొరకై పాటు పడుతూ, అక్రమార్కుల వెన్నులో వణుకు పుట్టించి మీడియా రంగంలో తమకంటూ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్న టి న్యూస్ రిపోర్టర్ రంజిత్ కు పూల భోకే తో, కేక్ కట్ చేసి, శాలువా తో సత్కరించి, నిండునూరేళ్ళు ఆయురారోగ్యాలతో జీవించాలని, ఇలాంటి వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, ఉన్నత స్థాయి కి ఎదగాలని, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సీనియర్ జర్నలిస్ట్ లు శ్యామ్ సుందర్, పంతం వెంకటేష్, కుల్ల రాజు, ఇప్ప రాకేష్, రెహమాన్, నజీర్, బలరాం, నాయుడు, కే.రంజిత్, ప్రవీణ్, సైదులు, కోటేష్, మహిళా విలేఖరి శైలజ, తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు..

## ప్రజా ప్రభుత్వంలో ప్రజల వద్దకే పాలన..

**ఆచరణ అమోఘం ప్రజా సంక్షేమంలో నూతన అధ్యాయం..**

**సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు స్వయంగా వారి ఇంటికి వెళ్లి అందజేసిన బండి రమేష్..**



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పనిచేస్తున్నది ప్రజా ప్రభుత్వమని నిరంతరం ప్రజలకు అందుబాటులో అండగా ఉంటుందని టిపిసిసి ఉపాధ్యక్షులు జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జి కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి బండి రమేష్ పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని ఫతేనగర్ డివిజన్లో సీఎం రిలీఫ్ ఫండ్ పథకం ద్వారా మంజూరైన చెక్కులను ఇద్దరు లబ్ధిదారులకు రమేష్ స్వయంగా వారి ఇంటికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి అన్ని ప్రభుత్వ పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు . సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను నేరుగా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి ఇవ్వడం ద్వారా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొత్త సాంప్రదాయానికి నాంది పలికింది అన్నారు. మూత పడిన ఐడియల్ కంపెనీ ఎన్నో ఏళ్లుగా వాటర్ వర్క్స్ కు సుమారు రూ. 40 కోట్లు బాకీ పడింది .ఈ కారణంతో కంపెనీలో పనిచేసి రిటైర్ అయిన 170 కుటుంబాలకు వాటర్ వర్క్స్ సంస్థ నీటి సరఫరాను నిలిపివేసింది. సదరు బాధితులు రమేష్ కి సమస్యను విన్నవించడంతో ఆయన వాటర్ వర్క్స్ యాజమాన్యంతో మాట్లాడి వెంటనే నేటి సరఫరాను పునరుద్ధరించేలా చర్యలు తీసుకున్నారు.దీంతో వారు రమేష్ కి, వాటర్ వర్క్స్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, కుక్కల రమేష్ ,అరుణ్, మధు, నర్సింగరావు, శివా చౌదరి, రాజేందర్, జ్యోతి ,రజిని, తదితరులు పాల్గొన్నారు.

## బతుకుకమ్మ వేడుకల్లో పాల్గొన్న వడ్డేపల్లి యామిని..



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

తెలంగాణా కు మాత్రమే సొంతం అయిన పూలతో పేర్చి పండుగలా జరుపుకునే బతుకమ్మ పండుగ, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ, దేవుడిని రోజు పూలతో పూజిస్తామని, దేవుడిని పూజించే పూలనే పూజించే గొప్ప పవిత్రమైన పండుగ బతుకమ్మ అని వడ్డేపల్లి యామిని అన్నారు. కూకట్ పల్లిలో శనివారం జరిగిన బతుకుకమ్మ వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి యామిని మాట్లాడుతూ, మహిళలు అందరూ కలిసి మెలిసి ఆడుకునే పవిత్రమైన పండుగ బతుకమ్మ అని అన్నారు...

## 23న దసరా పండుగ అడ్వాన్స్ చెల్లింపు




టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

సింగరేణి కార్మికులకు సెప్టెంబర్ 23న దసరా పండుగ అడ్వాన్స్ చెల్లింపునకై సింగరేణి యాజమాన్యం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. సింగరేణి పర్మినెంట్ కార్మికులకు 25వేల రూపాయలు, సెలవులకు అర్హత లేని తాత్కాలిక కార్మికులకు 12500 రూపాయలు సెప్టెంబర్ 23న వారి వారి బ్యాంకు ఖాతాల్లో ఈ మొత్తాన్ని జమ చేయనుంది. ఈ అడ్వాన్సు తిరిగి యాజమాన్యం అక్టోబర్ నెల వేతనం అనగా నవంబర్ 2025 నుండి 10 సమాన వాయిదాలలో తిరిగి కార్మికుల వేతన నుండి పొందుతుంది. పదవి విరమణ చేయవలసిన, మెడికల్ అన్ ఫిట్ ప్రకటించిన, తొలగించిన ఉద్యోగులకు ఈ పండుగ అడ్వాన్స్ చెల్లించడం లేదని, పది నెలల కన్నా తక్కువ సర్వీస్ ఉన్న ఉద్యోగులు ఉద్యోగ విరమణ ముందే పది సమాన వాయిదాలలో మొత్తం బకాయిలు తిరిగి చెల్లించేలా చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులకు సూచించింది. అదేవిధంగా గత సంవత్సరం అడ్వాన్స్ తీసుకొని, ఇప్పటివరకు మొత్తం చెల్లించని ఉద్యోగులకు పూర్తి అడ్వాన్స్ కు అర్హులు కావాలని తెలిపింది. బకాయిలు పోను, మిగిలిన మొత్తాన్ని మాత్రమే వారు అర్హుల అవుతారని తెలిపింది. ఈ విషయంలో గతంలో కొన్ని వ్యత్యాసాలు జరిగాయని, ఫలితంగా పండగ అడ్వాన్స్ కింద స్పష్టమైన బకాయిలు పేరుకు పోయాయని వివరించింది. సంబంధిత అధికారులు ఈ విషయలమై కఠినమైన సమ్మతిని నిర్ధారించుకోవాలని సూచించింది. ఉద్యోగులందరూ తమ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషకర వాతావరణంలో పండుగలను సమచిత రీతిలో జరుపుకోవడానికి, ప్రత్యేకంగా తిరిగి పొందగలిగే గల పండుగ అడ్వాన్సును ఖర్చు చేయాలని సూచించింది.

## విద్యాలయంలో ముందస్తు బతుకమ్మ వేడుకలు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త



చిన్నగూడూరు మండలంలోని ఉగ్గంపల్లి ప్రభుత్వ పాఠశాలలో శనివారం బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈనెల 21 నుంచి సెలవులు ప్రారంభం కావనున్న నేపథ్యంతో, ప్రిన్సిపాల్ మోహన్ నేతృత్వంలో విద్యార్థులు తీరక్క పూలతో బతుకమ్మను అలంకరించి బతుకమ్మ పాటలు పాడుతూ ఉత్సవ వాతావరణాన్ని సృష్టించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు బతుకమ్మ పండుగ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించి, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను పాటించాల్సిన అవసరం గురించి అవగాహన కలిగించారు. వేడుకల్లో అనూష్, శ్రీనివాస్, సలీ మా తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులే కాంగ్రెస్ పద్దరు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

హైదరాబాద్ : కాంగ్రెస్ పార్టీని నిరుద్యోగులే పనిపడ్డరు అని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగుల చేతితో కాంగ్రెస్ ప్రభుత్వానికి పరాభవం తప్పదని హెచ్చరించారు. ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న అశోక్ సర్‌ను వనస్థలిపురం ఏరియాలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. ఇప్పుడే వనస్థలిపురం ఏరియా హాస్పిటల్‌లో ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న అశోక్ సర్‌ని పరామ ర్శించి వచ్చాను. ఆయన గత ఐదు రోజులుగా దీక్ష చేస్తున్నా ప్రభుత్వంలో ఏమాత్రం చలనం లేదు. ఆయన ఆరోగ్యం రోజురోజుకూ క్షీణిస్తు న్నది.ఆయన డిమాండ్లు అసాధ్యమైనవి కానే కావు అని ఆర్ఎస్పీ పేర్కొ న్నారు. కాంగ్రెస్ హామీ ఇచ్చిన రెండు లక్షల ఉద్యోగాలలో కనీసం ఈ దసరాకు 50,000 ఉద్యోగాల నోటిఫికేషన్లు ఇవ్వమని కోరుతున్నాడు.



## విజయవాడ కనకదుర్గ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే మాధవరం

**నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల శ్రేయస్సు కోసం దుర్గామాతకు పూజలు**

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

విజయవాడ శ్రీ కనకదుర్గమ్మ ఆలయంలో కూకట్పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, శనివారం ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం ఆలయానికి చేరుకున్న ఆయన, దేవి దర్శనం చేసుకుని నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల శ్రేయస్సు కోసం దుర్గామాతను ప్రార్థించారు.ఆలయ అధికారులు ఎమ్మెల్యేకు సాంప్రదాయ పూర్వక స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందజేశారు. దర్శనం అనంతరం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ కనకదుర్గమ్మ అమ్మవారి దర్శనం ఎప్పుడూ ప్రత్యేకమైన అనుభూతిని ఇస్తుంది. అమ్మ ఆశీస్సులతో ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం రావాలని అమ్మవారిని వేడుకున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ సతీష్ ఆరోరా, స్థానిక నాయకులు, అనుచరులు పాల్గొన్నారు.

# గోవింద్ హెటల్ చౌరస్తాలో యూజీడీ పైప్ లైన్ మరమ్మత్తు పనుల పరిశీలన..

**కార్యక్రమం లో పిఏసి ఛైర్మన్ గాంధీ, కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్..**



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని గోవింద్ హెటల్ చౌరస్తా లో అండర్ గ్రౌండ్ డ్రైనేజి(యూజీడీ) పైప్ లైన్ అకస్మాత్తుగా పగిలిపోవడం వలన వెంటనే చేపట్టిన పైప్ లైన్ పునరుద్ధరణ పనులను, జలమండలి అధికారులు కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి పరిశీలించిన పిఏసి ఛైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పిఏసి ఛైర్మన్ గాంధీ మాట్లాడుతూ గోవింద్ హెటల్ చౌరస్తా వద్ద అండర్ గ్రౌండ్ డ్రైనేజి (యూజీడీ) పగిలిపోయిన విషయం తెలియగానే సంఘటన స్థలాన్ని పరిశీలించడం జరిగినది అని, చాలా సంవత్సరాల క్రితం వేసిన పాత పైపులు అవడం వలన ,వాటి జీవిత కాలం తగ్గడం వలన, అకస్మాత్తుగా పగిలిపోవడం జరుగుతుంది అని, ఇటువంటి సమస్యలు మళ్ళీ పునరావృతం కాకుండా అన్నిరకాల చర్యలు తీసుకుంటామని, ఇట్టి సమస్య శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపడుతామని, పిఏసి ఛైర్మన్ గాంధీ తెలియచేశారు. అదేవిధంగా యూజీడీ పైప్ లైన్ ఆకస్మికంగా పగిలిపోవడం చాలా దురదృష్టకరం అని, పైప్ లైన్ పగిలిపోవడం డ్రైనేజి పొంగి పొర్లడం జరుగుతుంది అని, మ్యాన్ హెల్స్ కుంగిపోవడం వల సమస్య ఎదురైనది అని, డ్రైనేజి సమస్య తలెత్తకుండా చూడలని, అధికారులకు పలు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగినది. జలమండలి, జి హెచ్ ఏం సి ,ట్రాఫిక్ విభాగం అధికారులు సమన్వయం చేసుకొని యూజీడీ పైప్ లైన్ పునరుద్ధరణ పనులు వెంటనే చేపట్టి, పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా కృషి చేయాలని అధికారులను ఆదేశించడం జరిగినది. పనులలో వేగం పెంచి, నాణ్యతా ప్రమాణాలతో పనులు చేపట్టి మళ్ళీ పునరావృతం కాకుండా చూడలని పి ఏ సి ఛైర్మన్ గాంధీ తెలియచేశారు , శేరిలింగంపల్లి నియోజకవర్గం లో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు విశేష కృషి చేస్తానని, ఏ చిన్న సమస్య ఐన తన దృష్టికి వస్తే పరిష్కరిస్తానని, అన్ని వేళలో అందుబాటులో ఉంటానని పి ఏ సి ఛైర్మన్ గాంధీ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు జీఎం హరి కృష్ణ, డీజీఏమ్ నాగప్రియ, మేనేజర్ ప్రియాంక జి హెచ్ఏంసి ఏఈ శ్రావణి, నాయకులు ఎండీ ఇబ్రహీం,శివరాజ్ గౌడ్, పోశెట్టిగౌడ్, గోపాల్, లింగం, సుధాకర్, సత్తయ్య, రాజిరెడ్డి, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (18-09-2025)_times of varha main (13-2).qxd 9/21/2025 6:00 AM Page 7



## నూతన జిల్లా కోర్టు నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన

# అడ్మినిస్ట్రేటివ్ న్యాయమూర్తి జస్టిస్ కె.శరత్

- కోర్టుల్లో పెండింగ్లో ఉన్న కేసుల పరిష్కారానికి సూచనలు ఇచ్చిన జస్టిస్
- పూలమాలల బోక్య ఇచ్చి జస్టిస్ ను స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు





టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి జిల్లా ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం శివారులో ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన నూతన కోర్టు నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం న్యాయమూర్తి మరియు యాదాద్రి భువనగిరి జిల్లా అడ్మినిస్ట్రేటివ్ న్యాయమూర్తి జస్టిస్ కె.శరత్ న్యాయవాదులతో కలిసి పరిశీలించారు. యాదాద్రి జిల్లా కోర్టుకు విచ్చేసిన జస్టిస్ ను, జిల్లా కలెక్టర్ పూల బోక్యా అందజేసి స్వాగతం పలికారు. అనంతరం పోలీసుల వందన స్వీకారం కార్యక్రమంలో పాల్గొన్నారు. యాదాద్రి జిల్లా కేంద్రంలోని జిల్లా కోర్టు సముదాయంలో జిల్లాలోని న్యాయమూర్తులతో విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. వివిధ కోర్టులలో పెండింగు లో ఉన్న కేసుల పరిష్కారంతో పాటు,ఇతరేతర విషయాలపై జెస్టిస్ శరత్ తగు సూచనలు చేసారు. జస్టిస్ షరత్ పర్యటనలో జిల్లా కలెక్టర్ యం.హనుమంత రావు, డి.సి. పి అక్షాంశ్ యాదవ్ హైకోర్టు న్యాయమూర్తిని కలిసి ఆయనకు పుష్పగుచ్చాలను అందచేసారు. హైకోర్టు న్యాయమూర్తితో పాటు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. జయ రాజు, మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ముక్తిదా, న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి. మాధవిలత, రామన్నపేట సీనియర్ సివిల్ జడ్జి సబిత, భువనగిరి అదనపు సీనియర్ సివిల్ జడ్జి ఎన్ శ్యాం సుందర్, ఆలేరు జూనియర్ సివిల్ జడ్జి ఆర్.అజయ్ కుమార్, చౌటుప్పల్ జూనియర్ సివి ల్ జడ్జి మహతి వైష్ణవి, భువనగిరి ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి జి.స్వాతి, రామన్నపేట ప్రధాన జూనియర్ సివిల్జడ్జి ఎస్.శిరీష, జూనియర్ సివిల్ జడ్జి చండీశ్వరి దేవి పాల్గొన్నారు.

## ప్రమాదాల నుండి ప్రజల ప్రాణాలను కాపాడండి..

### డివైడర్ ఏర్పాటు కు జెడ్సి కి జనసేన నాయకుల వినతి..



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

ప్రమాదాల నుండి ప్రజల ప్రాణాలను కాపాడండి కూకట్ పల్లి జోనర్ కమిషనర్ అపూర్వ చౌహాన్ కు వినతి పత్రం ఇచ్చిన జనసేన పార్టీ నాయకులు కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్ లోన్ ఉన్నటువంటి గూడ్స్ షెడ్ రోడ్డు సరైన డివైడర్ లేకపోవడం వల్ల ప్రతిరోజు యాక్సిడెంట్ లు జరగడం, పెద్ద ప్రమాదం జరిగి ప్రాణాపాయం అయ్యేంత వరకు ఎదురుచూడకుండా తక్షణమే ఈ సమస్యను పరిష్కరించవలసిందిగా జనసేన పార్టీ కార్యకర్తలు జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ని కలిసి వినతి పత్రం అందించడం జరిగింది జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించి అక్కడ ఒక డ్రైవ్ ఏర్పాటు చేస్తాను అని హామీ ఇవ్వడం జరిగింది . ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు నాగేంద్ర , వెంకటేశ్వరరావు , కొల్లా శంకర్ , వేముల మహేష్, సూర్య , రామకృష్ణ, శ్రీనివాస్, దుర్గా, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చేసిన ఎస్సై వీరేందర్

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

చింతకాని మండల పరిధిలోజగన్నాధపురం, పందిళ్లపల్లి రోడ్డు మార్గం లో రాత్రి వచ్చిన వర్షానికి చెట్టు వీరిగి ప్రమాదంకరంగా రోడ్డుకు అడ్డంగా పడిపోవడంతో బోనకల్ ఖమ్మం ట్రాఫిక్ ఆగిపోవడంతో విషయం తెలిసిన వెంటనే చింతకాని ఎస్ఐ వీరేందర్ చెట్లను రోడ్డు కి అడ్డు లేకుండా క్లియర్ చేసినారు వాహనదారులు ఎస్ఐ.కి. ధన్యవాదములు తెలిపినారు





## ఇసుక అక్రమ రవాణా జరగకుండా చర్యలు

### సీపీ ఆదేశాలతో చెక్ పోస్ట్ ఏర్పాటు

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు రాష్ట్ర,జిల్లా సరిహద్దుల్లో 15 చెక్ పోస్టుల ఏర్పాటు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది ఆంధ్ర నుండి ఇసుక రవాణా చేసే వాహనాలపై కేసులు నమోదు, జప్తు మూడు షిఫ్టులలో 24 గంటలు చెక్ పోస్ట్ ద్వారా పోలీస్,మైనింగ్ అధికారుల పర్యవేక్షణ ఉండేలా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాలు తో చింతకాని సబ్ ఇన్స్పెక్టర్ వీరేందర్ మండల పరిధిలోని సీతంపేట వద్ద చెక్ పోస్ట్ ఏర్పాటు చేశారు.చెక్ పోస్ట్ వద్ద పోలీసులు పి సారయ్య,వెంకటేశ్వర్లు,దుర్గా ప్రసాద్ వాహనాల్ని తనిఖీ చేసి వివరాలు సేకరించారు.

## 27న వ్యవసాయ మార్కెట్ యార్డ్ కార్మికుల రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి





టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఈ నెల 27న జరిగే వ్యవసాయ మార్కెట్ యార్డ్ కార్మికుల రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని ఏఐటియుసి జిల్లా కార్యదర్శి వై. ఓమయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ హమాలి దడువాయి గుమస్తా చాట స్వీపర్ వర్కర్స్ యూనియన్ రెండవ రాష్ట్ర మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం వై. ఓమయ్య మాట్లాడుతూ 27వ తేదీన వ్యవసాయ మార్కెట్ యార్డులోని ఉమామహేశ్వర ఫంక్షన్ హాల్ లో రాష్ట్ర రెండవ మహాసభను నిర్వహించడం జరుగుతుందని ఈ మహాసభలకు సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబ శివరావు, నిజాంబాద్ రూరల్ శాసనసభ్యులు డాక్టర్ భూపతి రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ ముప్పగంగా రెడ్డి, ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజు, రాష్ట్ర మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శివప్రసాద్ తో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో పని చేసే హమాలీ, దడువాయి, చాట, స్వీపర్, కార్మికులు హాజరవుతున్నారని అన్నారు. ఈ మహా సభల్లో మార్కెట్ యార్డుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాలు కార్మికులు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు రాబోయే కాలంలో మార్కెట్ యార్డుల అభివృద్ధికి తీసుకునే కార్యక్రమాలు నిర్ణయాల పట్ల సుదీర్ఘమైన చర్చ, భవిష్యత్ కార్యాచరణ తీసుకోవడం జరుగుతుందని, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహాసభలను విజయవంతం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు పి. నర్సింగరావు ఉపాధ్యక్షులు చక్రపాణి, భాగ్యలక్ష్మి, సాయిలు కార్యదర్శులు హనుమాన్లు, అనిల్, కవిత, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన కల్పించిన కావేటి శ్రీనివాస్

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్





ప్రపంచ వ్యాప్తంగా ఎన్ ఆర్ ఐ లు ఎదుర్కొంటున్న సమస్యలపై బోధన్ పట్టణంలోని రైస్ మిల్ అసోసియేషన్ భవనంలో అవగాహన సదస్సు కార్య క్రమం నిర్వహించారు. ఈ మేరకు బుధ వారం బోధన్ పట్టణం లో ఎన్ ఆర్ ఐ వింగ్ విలేకరుల సమావేశం నిర్వహించారు. అంతర్జాతీయ న్యాయవాది కావేటి శ్రీనివాస్ ఈ అవగాహన సదస్సులో పాల్గొని చట్టాలపై అవగాహన కల్పించారు.విదేశాలలో వ్యాపారాలు నిర్వహిస్తున్న వారు ఎదుర్కొంటున్న సమస్యలు, గల్ఫ్ కార్మికుల సమస్యలు న్యాయ సహాయంపై చర్చించి సలహాలు అంద జేశారు. విదేశాల్లో వ్యాపారాల గురించి వివరించారు. ఉద్యోగాల కోసం విదేశాలకు వెళ్లి అక్కడ ఇబ్బందులు ఎదుర్కొంటున్న వాటి గురించి వివరించారు. ఎంతోమందికి న్యాయ సల హాలు ఇస్తూ సమస్యల నుంచి విడిపించామని తెలిపారు. విదేశాలలో సమస్యలు ఏమైనా ఉంటే తనను సంప్రదించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యాపారవేత్త అక్కపల్లి ఉత్తమ్, కొంద్ర వెంకటేశ్వర్, గుమ్మల అశోక్ రెడ్డి,జగన్,న్యాయవాది ఈశ్వర్,గుంత గంగాధర్, గంగాధర్, సుదర్శన్ గౌడ్ పాల్గొన్నారు.

## "ఫెలోషిప్స్ సాధిస్తే భవిష్యత్తు గొప్పగా మార్చుకోవచ్చు"

### గిరిరాజ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. రామ్ మోహన్ రెడ్డి

### జి జి కాలేజీలో ఎం ఏ ఇంగ్లీష్ విద్యార్థుల వీడ్కోలు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

జీవితంలో తదుపరి పరిశోధన, బోధన, వంటి వృత్తిపరమైన రంగాలలో రాణించాలంటే యూ.జి.సి. నెట్, జే.ఆర్.ఎఫ్. వంటి ఫెలోషిప్స్ సాధిస్తే భవిష్యత్తు గొప్పగా మార్చుకోవచ్చని గిరిరాజ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. రామ్మోహన్ రెడ్డి సూచించారు. గిరిరాజ్ ప్రభుత్వ కళాశాలలో ఎం.ఏ ఇంగ్లీష్ కోర్సును విజయవంతంగా పూర్తి చేసుకున్న విద్యార్థుల వీడ్కోలు సమావేశం ఘనంగా జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. రామ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. జీవితంలో తదుపరి పరిశోధన, బోధన, వంటి వృత్తిపరమైన రంగాలలో రాణించాలంటే యూ.జి.సి. నెట్, జే.ఆర్.ఎఫ్. వంటి ఫెలోషిప్స్ సాధిస్తే భవిష్యత్తు గొప్పగా మార్చుకోవచ్చని సూచించారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. రంగరత్నం మాట్లాడుతూ సాహిత్యం అధ్యాయనం చేసిన మీరు సాహిత్య రచనలు చేయాలనీ, మీ సృజనాత్మకతను, నైపుణ్యాలను పెంచుకోవాలన్నారు. ఆంగ్లవిభాగం అధిపతి, పి.ఆర్.వో డాక్టర్ దండుస్వామి మాట్లాడుతూ మానవత్వం, సానుభూతి, సత్యం వంటి విలువలతో సాహిత్య విద్యార్థులు సమాజాన్ని మార్చాలని, ఆ దిశగా మిమ్మల్ని తీర్చిదిద్దడంలో గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల, ఆంగ్లవిభాగం అధ్యాపకులు ఎంతో కృషిచేశారని, గుర్తుచేశారు. ఈ కళాశాల పూర్వ విద్యార్థులుగా మిమ్మల్ని గొప్పస్థాయిలో చూడాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఈ విద్యా సంవత్సరంలో పీజీ ప్రవేశ పరీక్షలో ఆంగ్లం సబ్జెక్టులో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన ఏం. గంగోత్రి, ఏ. పూజా, షాగుప్తా, సాయిరాం లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ కోఆర్డినేటర్ నహేద బేగం, పరీక్షల నియంత్రణ అధికారి భరత్ రాజ్, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ రామ్ కిషన్, ఎన్సిసి అధికారి డాక్టర్ రామస్వామి, డాక్టర్ ముతెన్న, చంద్రశేఖర్, రమేష్ గౌడ్, పూర్ణచందరావు, నాగజ్యోతి, ప్రతిభ, దస్తప్ప, లావణ్య, రాజశేఖర్, నికత్ ఫాతిమా, స్థిత ప్రజ్ఞ, సన్నిత్, వసంత్ కుమార్, మౌనిక, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మైనింగ్‌పై సుప్రీం కీలకతీర్పు

**అమరావతి** : ఓబుళాపురంలో గాలి బ్రదర్స్ అక్రమమైనింగ్‌పై సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. మైనింగ్ సరిహద్దుల ఖరారుపై జస్టిస్ సుధాంశు ధులియా నేతృత్వంలో ప్రత్యేక కమిటీని ధర్మాసనం ఏర్పాటు చేసింది. అక్రమమైనింగ్‌పై మూడు నెలల్లో నివేదిక ఇవ్వాలని ప్రత్యేక కమిటీకి సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను జనవరికి వాయిదా వేసింది సుప్రీం. గాలి బ్రదర్స్‌కు అనుకూలంగా జగన్ హయాంలో ఇచ్చిన అఫిడవిట్‌ను ఏపీ ప్రభుత్వం ఉపసంహరించుకుంది. గాలి బ్రదర్స్ మైనింగ్ చేసుకోవడానికి అనుమతించవచ్చంటూ 2022లో జగన్ ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. సరిహద్దు వివాదం ముగిసిందని, మైనింగ్ కొనసాగించడానికి గాలి బ్రదర్స్‌కు అనుమతి ఇవ్వాలని జగన్ సర్కార్ అఫిడవిట్‌లో పేర్కొంది. దాన్ని వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టులో అమెకస్ క్యూరీ అఫిడవిట్ దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో అమెకస్ క్యూరీ నివేదికను పరిగణలోకి తీసుకొని జగన్ ప్రభుత్వం దాఖలు చేసిన అఫిడవిట్‌ను ఉపసంహరించుకుంటున్నట్లు కోర్టుకు సీనియర్ కౌన్సిల్ సిద్ధార్థ లూథ్రా, గుంటూరు ప్రమోద్ కుమార్ తెలిపారు.

# "అమ్మ ఆశీర్వాదం ఉంటే అన్నీ ఉన్నట్లే"

### నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త

### దేవిమాత మండపాలకు

### పట్టుచీరాల పంపిణీ చేసిన అర్బన్ ఎమ్మెల్యే

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



దేవి దుర్గామాత ఆశీర్వాదాలు మనకు ఉంటే ఇక అన్ని ఉన్నట్లేనని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. విజయదశమి వేడుకలను పురస్కరించుకొని ధన్ పాల్ లక్ష్మీబాయ్, విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మార్వాడి గల్లీ డి.ఎస్.ఎన్ కార్యాలయంలో దేవి మాత మండపాలకు నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా పట్టుచీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతు దేవి నవరాత్రుల సందర్భంగా ఇందూర్ నగరంలోని దాదాపు 250 మండపాలకు పట్టుచీరలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. గత 11 సంవత్సరాలుగా తన ట్రస్ట్ ద్వారా ఈ సేవ కార్యక్రమాలతో పాటు హిందూ పండుగలకు తమ వంతు సహకారం అందించడం జరుగుతుందన్నారు. హిందూ ధర్మంలో శరన్నవరాత్రి పండుగకు ప్రత్యేక ప్రాముఖ్యత ఉందన్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలసి ఈ పండుగను జరుపుకుంటారని అన్నారు. దుర్గా దేవి, మహిషాసురుడనే రాక్షసునితో 9 రాత్రులు యుద్ధము చేసి అతనిని వధించిన సందర్భంగా ఈ పండుగను దుర్గాదేవికి అంకితం చేయబడిందని అన్నారు. హిందూ బంధువులు ఆడపడుచులు అంత ఐక్యతతో, భక్తి శ్రద్ధలతో నిర్వహించే దేవి నవరాత్రులకు తమ వంతు సహకారం అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. హిందూ ధర్మరక్షణకు, హిందూ సంస్కృతి, సంప్రదాయాలను పెంపొందించడానికి ప్రతి కార్యానికి తన ట్రస్ట్ ద్వారా సేవాలాందించడానికి ముందుంటమన్నారు. అమ్మ ఆశీర్వాదం ఉంటే అన్ని ఉన్నట్లే అని రాష్ట్ర ప్రజలందరు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని రైతన్నలు సకాలంలో వర్షాలు కురిసి అధిక పంటలు పండించి సుభిక్షంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ రాజావెంకట్ రెడ్డి, ధన్పాల్ లక్ష్మీబాయి, విఠల్ గుప్త ట్రస్ట్ సభ్యులు ఉదయ్ కుమార్, ప్రణయ్ కుమార్, బిజెపి నాయకులు, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

since: 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com


జనరల్ న్యూస్
GENERAL NEWS

ఆదివారం,
21-09-2025



## జాతీయ రహదారుల నిర్మాణం, విస్తరణకై త్వరితగతిన భూసేకరణ





### వీడియో కాన్ఫరెన్స్ లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

జాతీయ రహదారుల నిర్మాణం, విస్తరణ పనుల కోసం అవసరమైన భూసేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు కలెక్టర్లను ఆదేశించారు. శనివారం ఆయన అన్ని జిల్లాల కలెక్టర్లతో భూసేకరణ అంశంపై వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్ష నిర్వహించారు. జాతీయ రహదారి పనులకు అవసరమైన భూసేకరణకు సంబంధించి పెండింగ్ లో ఉన్న అంశాలను ఆయా జిల్లాల వారీగా చర్చించారు. భూములు కోల్పోయిన వారికి అందించాల్సిన పరిహారం, ఇప్పటికే పూర్తయిన పరిహారం చెల్లింపులు, మార్కెట్ రేటు, భూమి అప్పగించడంలో జాప్యం జరుగుతున్న చోట అందుకు గల కారణాలు విషాయల గురించి సీ.ఎస్ కలెక్టర్ లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. జాతీయ రహదారుల నిర్మాణాలు, విస్తరణ పనులపై రాష్ట్ర ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించనున్న నేపధ్యంలో, భూసేకరణ అంశాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని సీ.ఎస్ సూచించారు. ఇప్పటికే పరిహారం చెల్లింపు పూర్తయిన భూమిని స్వాధీనం చేసుకోవాలని, అభ్యంతరాలు ఉన్న వారితో మాట్లాడి భూసేకరణకు సహకరించేలా చూడాలని అన్నారు. భూసేకరణ విషయంలో నెలకొని ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించి, జాతీయ రహదారి సంస్థకు భూములు స్వాధీనం చేయాలని ఆదేశించారు. భూసేకరణ కోసం అవసరమైన నిధులు సిద్ధంగా ఉన్నాయని, పనులు చేపట్టేందుకు కాంట్రాక్ట్ ఏజెన్సీలు కూడా సమాయత్తం అయి ఉన్నందున భూసేకరణను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసేలా చొరవ చూపాలని సూచించారు. ఆయా సెక్షన్ల పరిధిలో ఎంత పని పూర్తయ్యింది, ఇంకా ఎంత మిగిలి ఉంది, ఎక్కడ పెండింగ్ ఉంది అన్నది పరిశీలన జరుపుతూ, నిర్ణీత గడువులోగా పనులు పూర్తయ్యేందుకు వీలుగా అవసరమైన భూమిని సేకరించి నేషనల్ హైవే అథారిటీకి అప్పగించాలని అన్నారు. అటవీ భూముల సేకరణకు సత్వర అనుమతుల విషయంలో ప్రత్యేక చొరవ కనబర్చాలని సూచించారు. భూ సేకరణ ఇబ్బందులను అధిగమించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని హితవు పలికారు.

### 74 హెక్టార్ల భూమికి సంబంధించి అవార్డు ప్రక్రియ పూర్తయ్యింది.. కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి

ఈ సందర్భంగా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ.., జాతీయ రహదారుల నిర్మాణం,విస్తరణ పనుల కోసం నిజామాబాద్ జిల్లాలో ఇప్పటికే 74 హెక్టార్ల భూమికి సంబంధించి అవార్డు ప్రక్రియ పూర్తయ్యిందని సీ.ఎస్ దృష్టికి తెచ్చారు.కోర్టు స్టే కారణంగా మరో 19.3 హెక్టార్ల భూ సేకరణ ప్రక్రియ నిలిచిందని,ఇటీవలే కోర్టు స్టే తొలగినందున సత్వరమే భూసేకరణను పూర్తి చేస్తామని అన్నారు. వీడియో కాన్ఫరెన్సులో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, డీఎఫ్ఓ వికాస్ మీనా, బోధన్, ఆర్మూర్ సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియ, ట్రైనీ కలెక్టర్ కరోలినా చింగ్తియాన్ మావి, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, కలెక్టరేట్ డీ-సెక్షన్ పర్యవేక్షకులు శ్రీనివాస్, జాతీయ రహదారుల సంస్థ అధికారులు, ఇంజనీరింగ్ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## పెన్షన్ల పెంపుపై ప్రభుత్వం హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్





టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎంఆర్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు వీహెచ్పీఎస్, ఎంఆర్పీఎస్ అనుబంధ సంఘాలు ఎడపల్లిలోని గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ముట్టడించి, పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేశాయి.దివ్యాంగులకు రూ.6,000, వృద్ధులు, వితంతువులు, బీడీ కార్మికులు, ఒంటరి మహిళలకు రూ. 4,000చొప్పున పెన్షన్ పెంచాలని కోరుతూ గ్రామ కార్యదర్శికి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వీహెచ్పీఎస్ జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్యవంశి మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని గుర్తుచేశారు. అధికారంలోకి వచ్చి 22 నెలలు గడిచినా పింఛన్ల పెంపు హామీని నెరవేర్చలేదని ఆమె ఆరోపించారు. కండరాల క్షీణతతో బాధపడుతున్న వారికి రూ.15,000 పింఛన్ ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. పెన్షన్ పెంపు హామీని నెరవేర్చకపోతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని ఆమె డిమాండ్ చేశారు. కొత్త పింఛన్లు మంజూరు చేయకపోతే కాంగ్రెస్ పార్టీని రాజకీయంగా భూస్థాపితం చేస్తామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లసింగారి భూమయ్య మాదిగ, ఎంఎంఎస్ జిల్లా సీనియర్ నాయకురాలు పిల్లంగోవి సావిత్రి మాదిగ, ఎంఆర్పీఎస్ జిల్లా సీనియర్ నాయకురాలు, ఆఫీజ, బాలమణి, స్వర్ణలత, హైమది, సునీత, చంద్రకళ, గంగారం తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాన్ని సందర్శించిన టిపిసిసి చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ పట్టణంలోనీ ఖలీల్ వాడి లో గల గ్రంథాలయ నూతన భవనం, జిల్లా న్యాయ స్థానానికి సంబంధించిన భవనాల కోసం పాత డిఈఓ కార్యాలయం సమీపంలోని ఖాళీ స్థలాన్ని గ్రంథాలయ చైర్మెన్ అంతిరెడ్డి రాజిరెడ్డితో కలిసి టిపిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ పరిశీలించారు. అనంతరం గ్రంథాలయాన్ని సందర్శించి యువతీ యువకులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 65 వేలకు పైగా ఉద్యోగాలు కల్పించినట్లు తెలిపారు. నిరుద్యోగులకు తాజాగా ఆర్టీసీలో ఉద్యోగాల కోసం వెలువడిన నోటిఫికేషన్ సద్వినియోగం చేసుకోవాలని యువతకు సూచించారు. ఈ కార్యక్రమంలో టీపిసిసి జనరల్ సెక్రటరీ రాం భూపాల్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు విపుల్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు శేఖర్ గౌడ్, రత్నాకర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ నగేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని పెట్టాలి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ / డిచ్పల్లి




రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఇంటర్ జూనియర్ కళాశాలలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పెట్టాలని పి డి ఎస్ యూ డిచ్ పల్లి నాయకులు వరుణ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా డిచ్పల్లి మండలంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పి డి ఎస్ యూ ఆధ్వర్యంలో ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామాలలో ఉండే పేద మధ్య తరగతి విద్యార్థులు అత్యధికంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో చదువుకుంటున్నారని, చాలామంది విద్యార్థులు మధ్యానం హెూటల్లో తింటున్నారని మరికొందరు పస్తులు ఉంటున్నారని, పెరిగిన బస్ చార్జీలే కాకుండా అదనపు ఆర్థిక భారం భరిస్తున్నారని, సంక్షేమ పథకాల కోసం కోట్లు కేటాయిస్తున్నారు కానీ పేద విద్యార్థులు చదువుకునే కళాశాలల్లో మధ్యాహ్న భోజనం పెట్టటం లేదని వెంటనే మధ్యాహ్న భోజన పథకాన్ని పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ నాయకులు యశ్వంత్, సాయి కిరణ్, వినీల్, శ్రవణ్, రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ నారాయణ కుటుంబాన్ని పరామర్శించిన టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఇటీవల గుండె పోటుతో మరణించిన డిచ్పల్లి మండలం మిట్టపల్లి గ్రామానికి చెందిన జర్నలిస్ట్ నారాయణ కుటుంబాన్ని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ స్థానిక నాయకులతో కలిసి ఆయన బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. అత్యంత విధేయతతో, కర్తవ్యనిబద్ధతతో జర్నలిజం రంగంలో కొనసాగిన నారాయణ గుండెపోటుతో అకస్మాత్తుగా కన్నుమూయడం బాధాకరమని టీపీసీసీ చీఫ్ పేర్కొన్నారు. ఆయన కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇస్తూ లక్ష రూపాయల ఆర్థిక సహాయం ప్రకటించారు. మహేష్ కుమార్ గౌడ్ వెంట పార్టీ నాయకులు చంద్రశేఖర్ గౌడ్, రాంభూపాల్, నగేష్ రెడ్డి, గడిల శ్రీరాములు, నరాల రత్నాకర్ తదితరులు ఉన్నారు.

## అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ / ఆర్మూర్

ఆర్మూర్ పట్టణంలోని నారాయణ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు జరుపుకొన్నామని పాఠశాల ప్రిన్సిపాల్ రజని కుమారి తెలిపారు. ఈ సంబరాల్లో భాగంగా విద్యార్థిని, విద్యార్థులు సాంప్రదాయమైన దుస్తులతో విచ్చేసారని, విద్యార్థులు ఉపాధ్యాయులందరూ కలిసి బతుకమ్మను తయారు చేస్తూ దాని ప్రత్యేకతను చర్చించుకున్నారు.తెలంగాణా నారాయణ విద్యా సంస్థల జిఎం గోపాల్ రెడ్డి, నిజామాబాద్ జోన్ ఏటీఎం శివాజీ పాటిల్ ముఖ్య అతిథులుగా విచ్చేసి బతుకమ్మ పండుగ ప్రాముఖ్యతను విద్యార్థులకు చక్కగా వివరించారని, నారాయణ పాఠశాలలు చదువుతో పాటు సాంప్రదాయాలకు కూడా విలువలను ఇచ్చే విధంగా బోధిం పబడుతున్నాయని తెలిపారు. ఈ ఉత్సవాలలో పాఠశాల జోనాల్. కో-ఆర్డినేటర్స్ రాకేష్, కల్పన, అజీమా, వైస్ ప్రిన్సిపల్ శైలజ, స్రవంతి, ఏవో నవీన్, పాఠశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## తాడ్‌బిలోలిలో బిజెపి సేవా పఖ్వాడా





టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి / రెంజల్

ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకుని తాడ్‌బిలోలి గ్రామంలో బీజేపీ ఆధ్వర్యంలో 'సేవా పఖ్వాడా' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా 'స్వచ్ఛ భారత్' కార్యక్రమం చేపట్టారు. బీజేపీ రెంజల్ మండల అధ్యక్షులు క్యాతం యోగేష్ ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డీ మోహన్ రెడ్డి, జిల్లా సోషల్ మీడియా ఇంచార్జి కూరెళ్ల శ్రీధర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మహాలక్ష్మి మందిరం వద్ద పరిశుభ్రం చేసి,ప్రజలకు స్వచ్ఛత ఆవశ్యకతను వివరించారు.ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులకు ప్యాడ్స్,పెన్నులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం తర్వాత, బీజేపీ కార్యకర్తలు పార్టీ సభ్యుల ఇళ్లకు వెళ్లి వారి బాగోగులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు మేక సంతోష్, ప్రధాన కార్యదర్శులు గాండ్ల ప్రసాద్, రాజు, శక్తి కేంద్రం ఇంచార్జ్ నర్సారెడ్డి, బూత్ అధ్యక్షులు కాలగిరి మోహన్, ముమ్మాయి నవీన్, నాగం సుధాకర్, సీనియర్ కార్యకర్తలు ప్రతాప్ రెడ్డి, నాగోజు విజయ్ యాదవ్, గోపాల్, మెకానిక్ చరణ్ రెడ్డి, మస్కాట్ నర్సారెడ్డి, రమణారెడ్డి, నాగనాథ్ పటేల్, కంఠం మోహన్, శంకర్, ఆటోశక్తి కేంద్రం ఇంచార్జ్ రూపేష్ యాదవ్, ఆదిత్య గౌడ్, సాకలి గణేష్, కొండా హనుమంతు, ప్రవీణ్, జ్ఞానేశ్వర్ సహా పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జడ్పిహెచ్ఎస్ తొర్లికొండలో కిచెన్ గార్డెన్



టైమ్స్ ఆఫ్ వార్త నిజామాబాద్ / తొర్లికొండ

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తొర్లికొండలో కిచెన్ గార్డెన్లో పండిన ఆకుకూరలు కూరగాయల పంటను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మూడెడ్ల శ్రీనివాస్ చేతుల మీదుగా మొదటి పాలకూర పంటను కోసి విద్యార్థులకు మధ్యాహ్నం భోజనంలో వంట చేసి వడ్డించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాల ఆవరణలో కిచెన్ గార్డెన్ లో ఆర్గానిక్ పంటను కోసి విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో వండించిన పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ విద్యార్థులకు మంచిది పోషక విలువలు కదా ఆహారాన్ని అందించడానికి ప్రయత్నం చేయడంలో భాగమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ మర్కంటి గంగామోహన్, పాఠశాల ఉపాధ్యాయులు సాయిలు, రామకృష్ణ, గంగాధర్, నరసింహారావు, సునీత, మాలతి, కృష్ణ, పల్లె గంగాధర్, ఓఎస్ శేఖర్, కిచెన్ గార్డెన్ ఇన్చార్జ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎడపల్లి మండలంలో ముందస్తు బతుకమ్మ సందడి



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

దసరా సెలవులకు ముందు ఎడపల్లి మండలంలోని పాఠశాలలు ముందస్తు బతుకమ్మ వేడుకలతో కళకళలాడాయి. జాన్కంపేట్‌లోని ఇమేజ్ పాఠశాల, ఎడపల్లిలోని మాధవి, శ్రీవాగ్దేవి పాఠశాలలతో పాటు పలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు సంప్రదాయ బద్ధంగా బతుకమ్మలను పేర్చారు. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలు పాఠశాలల్లో శోభను తీసుకొచ్చాయి.నూతన వస్త్రాలు ధరించిన విద్యార్థినులు బతుకమ్మల చుట్టూ చేరి ఆడిపాడారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ, ఈ వేడుకల ద్వారా విద్యార్థులలో సాంస్కృతిక స్ఫూర్తిని పెంపొందించడం తమకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని తెలిపారు.దసరా సెలవులకు ముందు ఈ ఉత్సవాన్ని నిర్వహించడం విద్యార్థులలో ఉత్సాహాన్ని నింపిందని వారు అన్నారు. ఈ వేడుకల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు,వారి తల్లులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
21-09-2025




# ఎన్ని ఏమైనా క్రెడిట్ మాత్రం అరవింద్‌కే : బండ్ల గణేశ్



చిన్న సినిమాగా వచ్చి టాలీవుడ్‌లో సూపర్ హిట్ అందుకున్న చిత్రం 'లిటిల్ హార్ట్స్' ఈ చిత్రంపై టాలీవుడ్ ప్రముఖులు ప్రశంసలు కురిపిస్తున్న విషయం తెలిసిందే. యూట్యూబర్ మౌళి తనుజ్, శివానీ నాగారం ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమాకు సాయి మార్తండ్ దర్శకత్వం వహించగా.. ఆదిత్య హాసన్ నిర్మించారు. రాజీవ్ కనకాల, అనితా చౌదరి, సత్య కృష్ణన్ వంటి నటులు కూడా ఇందులో ముఖ్య పాత్రలు పోషించారు. ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం యూత్ ఎంటర్‌టైనర్‌గా వచ్చి సూపర్‌హిట్‌ను అందుకుంది. దీంతో ఈ సినిమా సక్సెస్ మీట్‌ను గురువారం ఏర్పాటు చేశారు మేకర్స్. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా విజయ్ దేవరకొండ రాగా.. బండ్ల గణేష్, అల్లు అరవింద్ ప్రత్యేక అతిథులుగా విచ్చేశారు. అయితే ఈ వేడుకలో బండ్ల గణేష్ మాట్లాడుతూ.. అల్లు అరవింద్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. లిటిల్ హార్ట్స్ సినిమాను ప్రమోట్ చేసి ఇంత పెద్ద హిట్ చేసింది బన్నీ వాసు, వంశీ నందిపాటి అయిన క్రెడిట్ మొత్తం అరవింద్‌కే పోతుంది. వాళ్లు ఎంత కష్టపడిని చివరికి ఇది అరవింద్ సినిమా అంటున్నారు. దాంతో క్రెడిట్ అల్లు అరవింద్‌కే వస్తుంది అంటూ ఆటపట్టించాడు బండ్ల గణేష్. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.

## రోబో శంకర్ మృతిపై కమల్ సంతాపం



కోలీవుడ్ చిత్ర పరిశ్రమలో విషాదం నెలకొంది. ప్రముఖ హాస్యనటుడు రోబో శంకర్ (46) కన్ను మూసిన విషయం తెలిసిందే. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన చెన్నైలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం తుదిశ్వాస విడిచారు. ఆయన మరణంతో తమిళ సినీ పరిశ్రమలో విషాద ఛాయలు అలుముకున్నాయి. రోబో శంకర్ కమల్ హాసన్‌కి వీరాభి మాని. అయితే తన అభిమాని చనిపోయాడన్న వార్త తెలుసుకున్న నటుడు కమల్ హాసన్ సోషల్ మీడియా వేదికగా అతడికి నివాళులు అర్పించాడు. రోబో శంకర్.. నీ పేరులో ఉన్న రోబో ఒక ముద్దుపేరు మాత్రమే. నువ్వు నా తమ్ముడివి. నువ్వు లేని లోటు మమ్మల్ని బాధపెడుతున్నా నువ్వు మా నుంచి దూరంగా వెళ్ళిపోయావు. నీ పని పూర్తి చేసుకుని వెళ్ళిపో యావు, కానీ నా పని ఇంకా మిగిలి ఉంది. రేపటిని మాకోసం వదిలి వెళ్ళిపోయావు. కాబట్టి రేపు మనదే అంటూ కమల్ రాసుకో చ్చాడు. ఇక రోబో శంకర్ అంత్యక్రియలు శుక్రవారం చెన్నై లో జరగనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయనకు భార్య ప్రియాంక, కుమార్తె ఇంద్రజ ఉన్నారు.

## టైమ్స్ ఆఫ్ వార్తకు స్పందించిన ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)..



టైమ్స్ ఆఫ్ వార్త

...ంబర్ - 2025 సంపుటి : 16 సంచిక : 47 పేజీలు 08 వెల : 6/-

మైనార్టీ డిక్లరేషన్ హుళక్కేనా?

- బిసి డిక్లరేషన్ సభ వాయిదా.. ముస్లిం డిక్లరేషన్ సభ ఎప్పుడు?
- ముస్లిం డిక్లరేషన్.. మాటలకే పరిమితం?
- హామీ ఇచ్చి.. అమలులో జీరో?
- రాహుల్ హామీ.. రేవంత్ కేబినెట్‌లో ప్రాతినిధ్యం లేని మైనార్టీలు
- మైనార్టీలకు పేరుకే సంవత్సరానికి 4వేల కోట్ల బడ్జెట్ ఖర్చు ఎక్కడ?
- అబ్దుల్ కలాం తౌఫా-ఏ-తాలీం కింద ఉన్నత విద్యకు స్కాలర్ షిప్పులు?
- మైనార్టీల వివాహాలకు 1.60 లక్షలు, మైనార్టీ ఉద్యోగ యువతకు 1000 కోట్ల సబ్సిడీ రుణాల మంజూరు
- సచార్, సుధీర్ కమిటీ సిఫారసులు బుట్టదాఖలు

SUNDAY Page 1 14 Sep 2025

రూ.50 వేల ఆర్థిక సహాయాని లబ్ధి పొందవచ్చు. అదేవిధంగా రేవంతన్నా కా సహారా, మిస్కిన్ల స్పందించిన ప్రభుత్వంకోసం, ఫకీర్, దూదేకుల వర్గాల కు చెందిన వారు మోపెడ్ వాహనాల కొనుగోలు కోసం ఒక్కొక్కరికి లక్ష రూపాయల గ్రాంట్ ను కాంగ్రెస్ ప్రభుత్వం కేటాయించింది. ఈ అవకాశాన్ని అర్హులైన వారు ప్రభుత్వం రూపొందించిన వెబ్ సైట్ ద్వారా దరఖాస్తులను చేసుకోవచ్చునని ప్రభుత్వం ప్రకటించింది.

## చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు రాజును సన్మానించిన బిసి నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిశిత ఇంటర్నేషనల్ స్కూల్ లో బిసి ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో చాంబర్ ఆఫ్ కామర్స్ జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన నిశిత రాజును శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాడవేడి వినోద్ కుమార్ మాట్లాడుతూ రాజు చాలా సంవత్సరాలుగా నిజామాబాద్ జిల్లా వాసులకు అనేక సేవా కార్యక్రమాలు చేపడుతూ నేడు చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడిగా అత్యున్నత పదవిలో నియామకం కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ నగర్ గృహ వాసుల సంఘం ప్రధాన కార్యదర్శి బొబ్బిలి కిషన్, నాయకులు గణేష్, మహేంధర్, రాజు, లక్ష్మణ్, చంద్రశేఖర్ ఆజాద్ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ స్కూల్‌లో ఘనంగా గ్రాండ్ పేరెంట్స్ డే వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ పట్టణం సుభాష్ నగర్ నారాయణ పాఠశాలల్లో "గ్రాండు ప్యారెంట్స్ డే" వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థుల తాతయ్యలు, అమ్మమ్మలు, నాన్నమ్మలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారికీ పాఠశాల యాజమాన్యం ఆత్మలపాటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంలో రీజియన్ శివాజీ పాటిల్ మాట్లాడుతూ పిల్లలకు పేధాలు, అందాందాలు, సహాయ సహకారాలు అప్పుడే ఉండాలని, మా సంస్కృతి, సంప్రదాయాలు, పిల్లలకు నేర్పించుకోవడంలో గ్రాండ్ ప్యారెంట్స్ ప్రాధాన్యత ఎంత ఉండాలో తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ చంద్రన్, వీపీ అక్షిత, తిరుమల, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఐడీ అదుపులో ఆర్డీవో మురళి

**అమరావతి :** మదనపల్లె పూర్వ ఆర్డీవో మురళిని తిరుపతి సీఐడీ అధి కారులు అరెస్ట్ చేశారు. అన్నమయ్య జిల్లా మదనపల్లి సబ్ కలెక్టరేట్లో ఫైల్స్ దహనం కేసులో మురళికి సుప్రీం కోర్టు నిన్న (గురువారం) బెయిల్ రద్దు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో శుక్రవారం మురళిని సీఐడీ పోలీసులు అదుపులోకి తీసుకుని తిరుపతి పద్మావతిపురంలోని సీఐడీ కార్యాలయానికి తరలించారు. రెవెన్యూ ఫైళ్ల దహనంపై దాదాపు ఆరు గంటల పాటు మురళిని సీఐడీ అధికారులు విచారించారు. అనంతరం అతడిని చిత్తూరు కోర్టుకు తరలించారు. ఈకేసులో ఏ2గా ఉన్న మురళి.. మదనపల్లె ఆర్డీవోగా ఉన్న సమయంలో ప్రభుత్వ భూముల ఫ్రీహోల్డ్‌లో అనేక అక్రమాలు చేసినట్లు సీఐడీ తేల్చింది. మొత్తం 48,360 ఎకరాల్లో, సుమారు 22,523 ఎకరాలు విధి విధానాలకు విరుద్ధంగా అక్రమంగా ఫ్రీహోల్డ్ చేసినట్లు గుర్తించింది. ప్రభుత్వ మార్పు తరువాత, ఈ అక్రమాలకు సంబంధించిన ఆధారాలను నాశనం చేయాలనే ఉద్దేశంతో ఏ1 గౌతమ్ తేజ్, ఏ3 వి. మాధవరెడ్డి, ఏ4 తుకారాంలతో కలిసి కార్యాలయానికి నిప్పు పెట్టించినట్లు విచారణలో సీఐడీ అధికారులు తేల్చారు. కాగా.. గతేడాది ఫైళ్ళ దహనం కేసులో ఏ2 నిందితుడుగా మురళిపై కేసు నమోదు అయ్యింది. ముందస్తు బెయిల్ కోసం మురళి హైకోర్టును ఆశ్రయించగా.. కోర్టు తిరస్కరించింది. దీంతో సుప్రీం కోర్టు వెళ్లి మధ్యంతర బెయిల్ పొందారు మురళి. అయితే గత జులై 8న తిరుపతిలో మురళిని సీఐడీ పోలీసులు అరెస్ట్ చేశారు. కానీ.. సుప్రీంకోర్టు ముందస్తు బెయిల్ ఉందని వెంటనే విడుదల చేశారు. ఈ క్రమంలో తాజాగా మురళి ముందస్తు బెయిల్‌ను సుప్రీం కోర్టు రద్దు చేయడంతో.. వెంటనే అతడిని సీఐడీ పోలీసులు అరెస్ట్ చేశారు.

## వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రదానం

### సృజనాత్మక రంగంలో రాణిస్తూ కవిత కథా సాంస్కృతిక పోటీల్లో విజేతలుగా నిలవడం అభినందనీయం

### సిర్పూర్ జడ్ పి హెచ్ ఎస్ ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ రూరల్



ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు సృజనాత్మక రంగంలో రాణిస్తూ కవిత కథా రచన సాంస్కృతిక పోటీల్లో విజేతలుగా నిలవడం అభినందనీయమని సిర్పూర్ జడ్ పి హెచ్ ఎస్ ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ విద్యార్థులను ప్రశంసించారు. మోపాల్ మండలంలోని జెడ్పిహెచ్‌ఎస్ సిర్పూర్ కు చెందిన విద్యార్థులు ఇటీవల జిల్లా స్థాయి జాతీయస్థాయి పోటీలలో పాల్గొని బహుమతులు అందుకున్నారు. ఆ బహుమతులను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ విద్యార్థులకు అందించారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఇటీవల కళా ఉత్సవ్ పోటీలు జిల్లా స్థాయిలో జరిగాయి. ఈ పోటీలలో పాల్గొన్న జడ్పిహెచ్‌ఎస్ సిరిపూర్ విద్యార్థులు గ్రూప్ డాన్స్, విజువల్ ఆర్ట్స్, స్టోరీ టెల్లింగ్, డ్రామా పోటీలలో మూడవ బహుమతిని అందుకున్నారు. నిన్న విద్యాశాఖ అందించిన ఆ సర్టిఫికెట్లను పుస్తకాలతో కలిపి విద్యార్థులకు అందజేశారు. అదేవిధంగా ఇటీవల జరిగిన జిల్లా స్థాయి సైన్స్ డ్రామా పోటీలలో సిర్పూర్ విద్యార్థులు మూడవ బహుమతిని గెలుచుకున్నారు. ఆ బహుమతులను సైతంవిద్యార్థులకు అందజేయడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఇందులో భాగంగా ఇటీవల ఖమ్మం జిల్లా కేంద్రంగా ఉరిమల ఫౌండేషన్ వారు నిర్వహించిన జాతీయస్థాయి కవిత కథా రచన పోటీల్లో సిర్పూర్ విద్యార్థులు నాలుగు బహుమతులను గెలుచుకున్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఈ అశోక్ చేతుల మీదుగా అందుకున్న బహుమతులను విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు సృజనాత్మక రంగంలో రాణిస్తూ అటు కవిత కథా రచనలను, ఇటు సాంస్కృతిక పోటీలలో కూడా విజేతలుగా నిలవడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో కూడా అన్ని రకాల పోటీల్లో పాల్గొని జాతీయ అంతర్జాతీయ బహుమతులను సాధించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. విద్యార్థులను ఇలాంటి పోటీలలో తీసుకువెళ్తూ వారికి మార్గదర్శనం చేస్తూ బహుమతులను సాధించేలా ప్రోత్సహిస్తున్న తెలుగు ఉపాధ్యాయులు డాక్టర్ కాసర్ల నరేష్ రావును వారు ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల బహుమతి ప్రధాన కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్యామల, మోహన్, గాయత్రీ నీలేశ్, వందన, అక్బర్ బాషా, డాక్టర్ హజారే శ్రీనివాస్, లలిత, విజేతలైన విద్యార్థులు ఎం. మాధురి, ఎం. మేఘన, జె. హిందు శ్రీ, ఎం. హారిణి, కృష్ణవేణి, రజిత, వంశిక, యం. వైష్ణవి, ఆర్. శ్రావణి, ఎస్. నిఖిత, ఎం. అనన్య, పాఠశాల విద్యార్థులందరూ పాల్గొన్నారు.

## ప్రజల భద్రత కోసం వీధి కుక్కల వేట

### వీధి కుక్కలను పట్టిస్తున్న మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి జిల్లా ప్రతినిధి



భువనగిరి పట్టణం లోని పలు వార్డులలో గత కొన్ని రోజుల నుండి గుంపులు గుంపులుగా వీధి కుక్కలు స్వైర విహారం చేయడంతో ప్రజలు చిన్నారులు భయభ్రాంతులకు గురవుతున్న విషయం తెలిసిందే. పట్టణంలోని పలు వార్డులలో పాఠశాలకు వెళ్ళే విద్యార్థులను, వయోవృద్ధులను మహిళలను, చిన్నారులకు వీధి కుక్కరు కరవడంతో చాలామందికి తీవ్రమైన గాయాలయ్యాయి. హాస్పిటల్ లో యాంటీ రేబిస్ తీసుకుంటూ ఇబ్బందుల పాలవుతున్నారు. భువనగిరి పురపాలక సంఘం కమిషనర్ ఆదేశాలతో కుక్కలను వేటాడి పట్టుకుని టీంలు, మున్సిపల్ సిబ్బంది కుక్కలను వేటాడి పట్టుకునేందుకు రంగంలో దిగారు. శనివారం సంతోష్ నగర్, భువనగిరి బస్ స్టాండ్, ఏరియా ఆసుపత్రి వెనుక భాగంలో కుక్కలను వేటాడి ఏబిసి సెంటర్ కు తరలించారు. అదేవిధంగా 23వ వార్డులో కుక్కలను వేటాడి ఏబిసి సెంటర్‌కు తరలించడంలో మాజీ 23వ వార్డు కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ లు వారి వారి సహకారాలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని వీధి కుక్కలు విపరీతంగా విచ్చలవిడిగా చేరుకున్నాయని, అమాయకులైన విద్యార్థులపై వయోవృద్ధులపై చిన్నారులపై ఎగబడి కరవడంతో ఎంతోమంది గాయాలపాలుకు గురి కావడం జరిగిందని వివరించారు. ఈ విషయాలను మున్సిపల్ కమిషనర్ రాజలింగంతో వివరించిన వెనువెంటనే ఆయన మున్సిపల్ సిబ్బందితో పాటు కుక్కలు వేటాడే టీమ్ లను పంపడంతో వార్డులోని విచ్చలవిడిగా తిరుగుతున్న వీధి కుక్కలను పట్టుకోవడం జరిగింది. వీధి కుక్కలను శాశ్వతంగా ప్రజల నివసిస్తున్న ప్రాంతాలలో సంచరించ కుండ అధికారులు చర్యలు తీసుకోవాలని వార్డుల ప్రజల పక్షాన వారు అధికారులను కోరుతున్నారు..



## భైరన్‌పల్లిని వీర భైరన్‌పల్లిగా మార్చాలని సీఎం రేవంత్ రెడ్డికి ఎంపీ వినతి

### భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - ప్రత్యేక ప్రతినిధి ఖాజా భాయి



సిద్దిపేట జిల్లా దూల్మిట్ట మండలం భైరన్ పల్లి గ్రామాన్ని వీరభైరన్‌పల్లిగా మార్చాలని భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి శనివారం సీఎం రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సెప్టెంబర్ 17న జరిపిన తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా భైరన్‌పల్లి గ్రామంలో రజాకార్ల దాడిలో విరోచితంగా పోరాడి అమరులైన వారికి ఆయన నివాళులర్పించారు. రూ.10 లక్షల ఎంపీ ల్యాండ్ నిధులతో స్తూపం, బురుజు అభివృద్ధి కోసం నిధులను మంజూరు చేశారు. అదేవిధంగా గ్రామ ప్రజల కోరిక మేరకు భైరన్‌పల్లి గ్రామాన్ని వీర భైరన్‌పల్లి గ్రామంగా పేరు మార్చాలని తమ దృష్టికి తీసుకురాగా, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి శనివారం సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినారు. అదేవిధంగా గ్రామ ప్రజల కోరిక నెరవేర్చేందుకు గాను, గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చేందుకు ఎంపీ సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు వివరించారు. ఈ సందర్భంగా సీఎంకు చామల వివరిస్తూ.. 1947 ఆగస్టు 27న సిద్ధిపేట జిల్లా, దూల్మిట్ట మండలం, బైరాన్‌పల్లి గ్రామంలో జరిగిన విషాదకరమైన, చారిత్రాత్మక సంఘటనలను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లినారు.. ఇది తెలంగాణ చరిత్రలో చీకటి అధ్యాయాలలో ఒకటిగా మిగిలిపోయిందని తెలిపారు. నిజాం పాలనలో, రజాకార్లు దారుణాలకు పాల్పడ్డారని, డబ్బు వసూలు చేయడమే కాకుండా అమాయక గ్రామస్తులను వేధించారని గుర్తుచేశారు. ఈ దురాగతాలను ఎదిరించి తమ గ్రామాన్ని రక్షించుకోవడానికి భైరన్‌పల్లి ప్రజలు ఒక రక్షణ బృందాన్ని ఏర్పాటు చేసారని, ప్రతీకారంగా, రజాకార్లు గ్రామాన్ని ఐదుసార్లు చుట్టుముట్టి క్రూరమైన దాడులకు దిగారని చెప్పుకొచ్చారు. దాడిలో దాదాపు 1,200 మంది రజాకార్లు గ్రామంపై దాడి చేసి, 126 మంది అమాయక గ్రామస్తులను నిర్దాక్షిణ్యంగా ఊచకోత కోశారని తెలిపారు. ఈ దాడిలో మహిళలు కూడా తీవ్ర దారుణాలకు గురయ్యారన్నారు. ఈ ఊచకోతను ఆ సమయంలో జలియన్ వాలాబాగ్ విషాదం కంటే భయంకరమైనదిగా అభివర్ణించారు. భైరన్‌పల్లి గ్రామస్తుల ప్రతిఘటన, త్యాగం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా ధైర్యానికి చిహ్నంగా నిలుస్తాయి. గ్రామస్తుల అత్యున్నత త్యాగం, పరాక్రమానికి గుర్తింపుగా, అమరవీరుల వీరోచిత వారసత్వాన్ని రాబోయే తరాలకు గుర్తుంచుకునేలా గ్రామం పేరును అధికారికంగా "వీర భైరన్ పల్లి"గా మార్చాలని ఎంపీ చామల ప్రభుత్వాన్ని, సీఎం రేవంత్ రెడ్డిని అభ్యర్థించగా ఈ విషయంపై సీఎం రేవంత్ సానుకూలంగా స్పందించినట్లు ఎంపీ తెలిపారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999